AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com




akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 145 | మంగళవారం 16, జనవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

# దావోస్ పర్యటనకు సీఎం రేవంత్ రెడ్డి బృందం



ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశానికి వెళ్తున్న రాష్ట్ర అధికారిక బృందానికి సీఎం నేతృత్వంవహించడంఇదే తొలిసారి.

**సీఎం వెంట రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు,ఉన్నతాధికారులు రాష్ట్రంలో భారీ పెట్టుబడులే లక్ష్యంగా పర్యటన**

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరగనున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం 54వవార్షికోత్సవంలో పాల్గొనేందుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని అధికారిక బృందం వెళ్లింది. ఈ నెల 19 వరకూ ఈ సదస్సు జరగనుండగా రాష్ట్రంలో భారీ పెట్టుబడులే లక్ష్యంగా ఈ పర్యటన సాగనుంది. సీఎం వెంట రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత

# గిరిజనుల అభ్యున్నతికి కృషి

- పీఎం-జన్‌మన్ లబ్ధిదారులకు రూ.540 కోట్లు విడుదల
- వీడియోకాన్ఫరెన్స్‌లో లబ్ధిదారులతో మాట్లాడిన ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

గిరిజనుల అభ్యున్నతకి తమ ప్రభుత్వం పట్టుదలతో పనిచేస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రధాన్ మంత్రి జన్‌జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ కింద ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ లబ్ధిదారులు లక్ష మందికి తొలి ఇన్‌స్టాల్‌మెంట్‌గా రూ.540 కోట్లను ప్రధాని సోమవారంనాడు విడుదల చేశారు.


వీడియో కాన్ఫరెన్స్ ద్వారా లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవడం ద్వారా తమ జీవితాలు ఏవిధంగా మెరుగుపడ్డాయో, తమ అనుభవాలు ఏమిటో లబ్ధిదారులు ప్రధానికి తెలియజేశారు. వంటగ్యాసు కనెక్షన్లు, విద్యుత్, పైపుల ద్వారా నీళ్లు, గృహాల వంటి కనీస సౌకర్యాల ద్వారా తమ జీవితాల్లో వచ్చిన మార్పులను వివరించారు. జన్‌జాతీయ గౌరవ్ దివస్ సందర్భంగా 2023 నవంబర్ 15న పర్టిక్యులర్లీ వల్నెరబుల్ ట్రైబల్ గ్రూప్స్ (పీవీటీజీ) సామాజిక-ఆర్థిక సంక్షేమం కోసం రూ.24,000 కోట్ల బడ్జెట్‌తో పీఎం-జన్‌మన్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది.

# ఎమ్మెల్సీ కవితకు మరోసారి నోటీసులు.. రాలేనంటూ ఈడీకి లేఖ



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఈడీ మరోసారి నోటీసులు జారీ చేసింది. రేపు విచారణకు హాజరు కావాలంటూ నోటీసుల్లో పేర్కొంది. దీంతో తెలంగాణలో రాజకీయాల్లో ఈ నోటీసులు మరోసారి హాట్ టాపిక్ గా మారాయి. మరింత ఆసక్తికరంగా మారాయి. అయితే.. కవిత విచారణకు వెళ్తారా? లేదా అనేది తెలియాల్సి ఉంది. గతంలోనూ కవితను ఈడీ మూడు సార్లు విచారించింది. తాజాగా.. మరోసారి విచారణకు రావాలంటూ కవితకు నోటీసులు ఇచ్చినట్లు ఈడి వర్గాలు ధ్రువీకరించాయి. లిక్కర్ కేసులో రేపటి ఈడీ విచారణకు హాజరుకాలేనని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. సుప్రీంకోర్టు నుంచి రక్షణ ఉత్తర్వులు ఉన్నంతదున తాను విచారణకు రాలేనంటూ ఈడీకి లేఖ రాశారు.




# లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగానే బరిలోకి..

**బీఎస్పీ అధినేత్రి మాయావతి**



**లక్నో,అక్షిత ప్రతినిధి :**

రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బహుజన్ సమాజ్‌వాదీ పార్టీ ఒంటరిగానే పోటీచేస్తుందని యూపీ మాజీ సీఎం, పార్టీ అధినేత్రి మాయావతి అన్నారు. ఇతర పార్టీలతో పొత్తులు పెట్టుకోబోమని, ఏ కూటమిలో చేరిది లేదని స్పష్టం చేశారు. అయితే ఎన్నికల తర్వాత పొత్తు కుదుర్చుకునే ఆప్షన్ తమవద్ద ఉందని చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లో మరో పార్టీతో కలిసి పోటీచేసిన ప్రతిసారీ తాము నష్టపోయామన్నారు. తమతో పొత్తువల్ల భాగస్వామ్య పార్టీకే లాభం జరిగిందని తెలిపారు. తన 68వ పుట్టిన రోజు సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. పొత్తులో భాగంగా తమ పార్టీ కార్యకర్తల ఓట్లు సక్రమంగా బదిలీ అవుతున్నప్పటికీ, అవతలివైపు నుంచి అలా జరగడంలేదని వెల్లడించారు. అందువల్ల ఎన్నికల తర్వాత పొత్తుల అంశంపై ఆలోచిస్తామని తెలిపారు. ఇప్పట్లో రాజకీయాల నుంచి తప్పుకునే ఆలోచనేదీ తనకు లేదని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగాలు, ఇతర రంగాల్లో ఎలాంటి నిబంధనలు లేకపోవడంతో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాల పరిస్థితి దయనీయంగా ఉందని.. తన జీవితమంతా వారి శ్రేయస్సుకే అంకితం చేశానని వెల్లడించారు. చివరి శ్వాస వరకు రాజకీయాల్లోనే ఉంటానని, వెనుకబడిన వారి కోసం పని చేస్తానని స్పష్టం చేశారు. ఉత్తరప్రదేశ్‌లో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గతంలో సమాజ్‌వాదీ, కాంగ్రెస్ పార్టీలతో పొత్తుపెట్టుకున్న విషయం తెలిసిందే.

# రాహుల్‌గాంధీ రెండో రోజు భారత్ జోడో న్యాయ్ యాత్ర షురూ..


**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర రెండో రోజు కొనసాగుతోంది. సోమవారం కళాపహర్, కంగ్‌పోక్పి నుంచి రెండో రోజు యాత్ర మొదలైంది. మొత్తం 15 రాష్ట్రాల్లోని 100 నియోజకవర్గాల మీదుగా భారత తూర్పు తీరం నుంచి పడమర తీరం వరకు సాగే ఈ యాత్రను రాహుల్‌గాంధీ ఆదివారం ఘనంగా మొదలుపెట్టారు. మణిపూర్‌లోని తౌబాల్ నుంచి ఈ యాత్ర ప్రారంభమైంది. మణిపూర్‌లో మొదలైన ఈ భారత్ జోడో న్యాయ్ యాత్ర మార్చి 20 లేదా 21న ముంబైలో ముగియనుంది. లోక్‌సభ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఈ యాత్రను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నది. మణిపూర్, నాగాలాండ్, అరుణాల్ ప్రదేశ్, మేఘాలయ, అసోం, బీహార్, జార?ండ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ రాష్ట్రాల మీదుగా మహారాష్ట్ర వరకు యాత్ర కొనసాగుతుంది.

# దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఏపీలో బోగస్ ఓట్లు

**టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు**



**అమరావతి, అక్షిత ప్రతినిధి :**

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నడూ లేనివిధంగా ప్రభుత్వమే బోగస్ ఓట్లను నమోదు చేయించడం తన రాజకీయ జీవతంలో మొట్టమొదటిసారి చూస్తున్నానని టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆరోపించారు. సోమవారం చంద్రగిరిలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల జాబితా పేర్ల నమోదులో ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని విమర్శించారు. అధికారుల వద్ద ఉండాల్సిన లాగిన్, పాస్‌వర్డ్‌లు వైసీపీ నాయకుల వద్దకు ఎలా వస్తున్నాయని, దీంతో ఇష్టారీతిన బోగస్ ఓటర్లను నమోదు చేశారని ఆరోపించారు. వీటిపై ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతో ఏపీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారని తెలిపారు. 'చంద్రగిరిలో 28వేల ఓట్లను తొలగించారు. 13వేలకు పైగా ఓట్లు ఒకే ఫోటోతో ఉన్నాయి. పుంగనూరు, నగరి, తిరుపతి, చంద్రగిరి సహా పలు నియోజకవర్గాల్లో దొంగ ఓట్లను నమోదు చేశారని పేర్కొన్నారు. దొంగ ఓట్ల కేసును ఈసీ కేసు స్టడీగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఏపీలో మనీ పవర్, భూ కబ్జాలు, దోపిడీకి పాల్పడుతున్న ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. అధికారులు చట్టపరంగా పనులు చేయాలని, లేకపోతే బోన్ ఎక్కిస్తామని హెచ్చరించారు. అధికార వైసీపీ బోగస్ ఓట్ల నమోదుపై న్యాయపరంగా పోరాడుతామని చంద్రబాబు వెల్లడించారు.

# ఖైరతాబాద్‌లో రోడ్డు ప్రమాదం

హైదరాబాద్,

నగరంలోని ఖైరతాబాద్‌లో రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా దూసుకొచ్చిన చావ్రోలెట్ కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. నిరంకారి ట్రాఫిక్ ఐ లాండ్ డివైడర్‌ను కారు డీకొట్టింది. అయితే కారులో ఎయిర్ బెలూన్ ఓపెన్ అవడంతో డ్రైవర్ ప్రాణాలతో బయట పడ్డాడు. ఆయోధ్య కూడలి నుంచి ఖైరతాబాద్ వైపు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. సమాచారం అందిన వెంటనే సైఫాబాద్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని కారును రోడ్డుపై నుంచి తొలగించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సమస్యలు నా దృష్టికి తీసుకొస్తే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చిన ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్ ,అక్షిత ప్రతినిధి**

ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హయత్ నగర్ డివిజన్ పరిధిలోని ఆటో సాయినగర్ కాలనీవాసుల వినతి మేరకు అట్టి కాలనీ నందు కాలనీవాసులచే పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు .దానిలో బాగంగా గతంలో ఇట్టి కాలనీ నందు రోడ్డు వేయడం జరిగింది అని తెలిపారు. ఇంకా కొన్ని ఇండ్ల మధ్యలో కొంచం రోడ్డు పనులు పూర్తి కాలేదు అని తెలిపారు. మిగిలిన రోడ్డు పనులు కూడా పూర్తి చేయాలని కోరారు .దానికి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ తప్పకుండా ఎక్కడెక్కడ రోడ్డు బ్యాలన్స్ పనులు ఉన్నాయో తెలుసుకొని రోడ్డు పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారువ్.అలాగే ఇంకా ఏమి అయిన



సమస్యలు నా దృష్టికి తీసుకొస్తే తప్పకుండా పరిష్కారం చేస్తామని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరిగిందని తెలిపారు. ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయి వాటిని కూడా ప్రణాళికబద్ధంగా పరిష్కారం చేస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి,ఈస్టన్ జెఏసి జనరల్ సెక్రటరీ గుత్తా లక్మరెడ్డి ,జాయింట్ సెక్రటరీ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ కు సంక్రాంతి శుభాకాంక్షలు తెల్పిన మాదాపూర్ యువత



**మాదాపూర్ అక్షిత ప్రతినిధి..**

సంక్రాంతి పర్వదినం ను పురస్కరించుకుని సోమ వారం రోజున శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ ను అయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మాదాపూర్ డివిజన్ పరిధిలోని గుట్టల బేగంపేట వాసులు నరేశ్, సర్దార్ , నజీర్ లు.

## క్రికెట్ విజేతలకు అనూష చే బహుమతుల అందజేత



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా, క్రీడల వైపు ద్రుష్టి సారించాలని శేరిలింగంపల్లి పనిచేస్తున్న ప్రముఖ జర్నలిస్ట్ తెనుగు నర్సింలు అన్నారు. వివేకానంద జయంతి సందర్బంగా రేగోడ్ మండలం మర్పల్లి గ్రామం లో నిర్వహించిన క్రికెట్ టౌర్న మెంట్ విజేతలకు అనూష చేతులమీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. మర్పల్లి యువత క్రీడా స్ఫూర్తి ని ప్రదర్శిస్తు, మంచి స్నేహ పూర్వక వాతావరణం లో క్రిడలు నిర్వహించడం అభినందనీయమన్నారు. సంక్రాతి సెలవు రోజుల్లో యువత మొత్తం సమయం వృధా చేయకుండా ఇలా క్రీడాకారులదరు క్రీడా స్ఫూర్తి తో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమ%శీ% లో నిర్వాహకులు రవి ముదిరాజ్, రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాయావతి జన్మదిన వేడుకలు





**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతి జన్మదిన వేడుకలు వట్టిమార్తి గ్రామంలో నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని ఆధ్వర్యంలో బెహన్ కుమారి మాయావతి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి సంబరాలు చేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి మాట్లాడుతూ సమసమాజం నిర్మాంచాలన్నా, బహుజనులకు అన్నివిధాల న్యాయం జరగాలన్నా, అణగారిన వర్గాల అభివృద్ధిని చూడాలన్నా బహుజనసమాజ్ పార్టీ అధికారంలోకి రావా లన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోశాధికారి దేశాపాక రాజ్ కుమార్, చేరికల కమిటీ కన్వీనర్ మునుగోటి సత్తయ్య, చిట్యాల మునిసిపల్ అధ్యక్షులు అవిరెండి ప్రశాంత్, మల్లేష్, వినయ్ బి ఎస్ పి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ వైశ్య నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమము

### ఈ కార్యక్రమంలో వనస్థలిపురం కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి బి ఎన్ రెడ్డి నగర్ మాజీ లికార్పొరేటర్ ముద్ద గౌని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్

**వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి**

అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా అద్యక్షులు చింతల రజనీకాంత్ అద్వర్యం లో బిఎన్ రెడ్డి డివిజన్ సచివాలయనగర్ కాలని లోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థాన కల్యాణ మండపం లో నూతన సంవత్సర తెలంగాణ రాష్ట్ర అద్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా ,వనస్థలిపురం కార్పొరెటర్ వెంకటేశ్వర్



రెడ్డి ,బిఎన్ రెడ్డి మాజీ కార్పొరెటర్ శ్రీమతి ముద్దగౌని లక్ష్మిప్రసన్న రాంమోహన్ గౌడ్ గారు విచ్చేసి నూతన సంవత్సర క్యాలండరు ని ఆవిష్కరించారు అనంతరం పేదవాలకి దుపట్ల పంపిణి చేశారు .ఈ కార్యక్రమం లో అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పంబ శేఖర్ ,అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర మహిళ అద్యక్షురాలు భాగ్యలక్ష్మి ,రాష్ట్ర యూత్ అద్యక్షులు కట్ట రవి ,వాసవి క్లబ్ మాజీ అద్యక్షురాలు చింతల విజయలక్ష్మి ,మిట్ట రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు .

## ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి శంకర్ నాయక్ బహుమతులు అందజేత

**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:**

అడవిదేవులపల్లి మండల పరిధిలోని బాలాజీతండా మరియు హాముతండాలో జరిగిన ముగుల పోటీలో డీసీసీ అధ్యక్షులు కేతవత్ శంకర్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గములోని అన్ని గ్రామాల్లో సరికొత్త



ఉత్సహంతో ప్రజలు సంక్రాంతి ఉత్సవాలు జరుపుకుంటున్నారని దానికి కాంగ్రేస్ ప్రభుత్వం రాష్ట్రంలో కొలువుదిరడం ఇదంతా ప్రజలందరికీ శుభసూచికం అని అన్నారు.ముగ్గుల పోటీలతో మహిళల్లో ఒక ప్రావిణ్యన్నీ వెలికితీసే కార్యక్రమం అని అన్నారు. కార్యక్రమంలో కొర్ర అశోక్ నాయక్, దశరథ్, మోతిలాల్,బాలు నాయక్,చంప్ల నాయక్, యాంకయ్య, బాబు, ఉన్నారు.

## సంక్రాంతి పండుగ రోజున తమ ఇండ్ల ముందు రంగు రంగుల ముగ్గులు వేస్తున్న మహిళలు





**కోదాడ అక్షిత ప్రతినిధి**

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని తమ ఇండ్ల ముందు రంగు రంగుల ముగ్గులతో అలంకరించుకుని సంక్రాంతి పండుగను పట్టణ మహిళలు ఘనంగా నిర్వహించుకున్నారు వేకువజామునే తలంటు స్నానాలు చేసి తమ ఇండ్ల ముందు రంగురంగుల ముగ్గులను వేసి కొత్త బియ్యంతో నువ్వుల పులగం చక్కెర పొంగలి చేసి తమ జీవితంలో వెలుగులు నింపాలని అమ్మవారికి నైవేద్యంగా సమర్పించేవారు ఈ కార్యక్రమంలో చామర్తి పావని జూలూరు వెంకటరమణ ఓరుగంటి విజయలక్ష్మి బానోతు పద్మ బానోతు ఉమా తదితర మహిళలు పాల్గొన్నారు.

## వరంగల్ ఎంపీ టికెట్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకి ఇవ్వాలి...సినీనటుడు జబర్దస్త్ జీవన్





**హనుమకొండ అక్షిత ప్రతినిధి :**

సినీనటుడు జబర్దస్త్ యాక్టర్ జీవన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ కి వరంగల్ పార్లమెంట్ కి సంబంధించి టికెట్ ఇవ్వాలని జబర్దస్త్ కమెడియన్ జీవన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ మొదటగా జబర్దస్త్ కమెడియన్ జీవన్ కి కృతజ్ఞతలు నేను చేస్తున్న కార్యక్రమాలు అలాగే నేను ప్రజలకు చేసే సేవలను గుర్తించిన మిత్రుడు జబర్దస్త్ కమెడియన్ జీవన్ కి డాక్టర్ రామకృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు.

## గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి.... పాదూరు గోవర్ధన



**అక్షిత న్యూస్ మాడుగులపల్లి:**

గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలని వేములపల్లి వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధన అన్నారు.సోమవారం నాడు మాడ్గులపల్లి మండలం ఆగామోత్కూర్ గ్రామంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామీణ వాలీబాల్ పోటీలలో ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ యువతలో క్రీడా నైపుణ్యం పెంచేందుకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు.క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం,మానసిక ఉల్లాసం లభిస్తాయని తెలిపారు.క్రీడలకు వివిధ గ్రామాల నుండి క్రీడాకారులు, క్రీడాభిమానులు యువత పాల్గొనడం ద్వారా యువతలో స్నేహభావం పెంపొందుతుందన్నారు.అన్ని గ్రామాల్లో క్రీడలను నిర్వహించి గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలని కోరారు.క్రీడలలో గెలుపొందిన వారికి ప్రధమ,ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తున్నారని తెలిపారు.క్రీడలకు అన్ని విధాలుగా సహకరించిన దాతలను అభినందిస్తూ ఈ క్రీడా పోటీలను నిర్వహించిన డీవైఎఫ్ఐ సంఘానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.భవిష్యే లో పెద్ద ఎత్తున పోటీలను నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ డీవైఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్,మండల కార్యదర్శి పతాని శ్రీను,మండల నాయకులు బంటు రాజు తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివి లక్ష్యాలను నెరవేర్చుకోవాలి.ఎమ్మెల్యే...



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

చిన్ననాటి నుంచి తండ్రి కష్టాన్ని చూసి ఎలాగైనా కష్టపడి చదివి కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలనే దృడనిశ్చయంతో మొదటి ప్రయత్నంలోనే ఛార్టర్డ్ అకౌంటెంట్ ఉత్తీర్ణత సాధించిన 128- చింతల్ డివిజన్ వివేకానంద నగర్ కు చెందిన దీపక్ సింగ్ ను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద సోమవారం కుత్బుల్లాపూర్ లోని తన నివాసం నందు అభినందించారు. అయితే సి.ఏ. ఉత్తీర్ణత సాధించిన దీపక్ సింగ్ తండ్రి సత్యేంద్ర సింగ్ హొటల్ మేనేజ్మెంట్ చేస్తూ జీవనం కొనసాగిస్తాడు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ పిల్లలు చిన్ననాటి నుంచే లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని పట్టుదలతో చదివి లక్ష్యాలను సాధించి కన్న తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి పేరు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో బిపిన్ కుమార్ సింగ్, విశ్వేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు...

## నూతన కమిటీ ఎన్నిక......

**నంగునూర్, అక్షిత ప్రతినిధి :**

నర్మెటలో ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షునిగా చిట్యాల తిరుపతి ఉపాధ్యక్షుడిగా గంధ మల్ల కుమార్, ప్రధాన కార్యదర్శిగా పుర్ర రాజు ,కార్యదర్శిగా గంధ మల్ల సుధాకర్ ,కోశాధిరిగా పుర్ర లింగం , గౌరవ సలహాదారులుగా పెంటయ్య, యాదగిరి, కనకయ్య, శ్రీని వాస్ ,యాదగిరి ,నరసింహులు ను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# సరికొత్త భారతాన్ని నిర్మించడమే రాహుల్ లక్ష్యం

-నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ర్యాలీ

-జిల్లా నగర కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గా ప్రసాద్, జావేద్

-భారత్ జోడో న్యాయ యాత్రకు సంఘీభావం

-కాంగ్రెస్ కార్యాలయం నుండి జెడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ







**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

సరికొత్త భారతాన్ని నిర్మించడమే రాహుల్ గాంధీ లక్ష్యమని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గా ప్రసాద్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ లు అన్నారు. రాహుల్ గాంధీ ప్రారంభించిన భారత్ జోడో న్యాయ యాత్ర కు సంఘీభావంగా నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా లో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం రెడ్డి భవనం నుండి జడ్పీ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ దేశ సమగ్రత సమైక్యత కోసం రాహుల్ గాంధీ పరితపిస్తున్నారని అప్రజాస్వామిక పాలనలో మగ్గుతున్న దేశాన్ని కాపాడేందుకు కష్ట పడుతున్నారని తెలిపారు. ఏడాదిన్నర కిందట కన్యాకుమారి నుంచి భారత్ జోడో యాత్ర పేరుతో పాదయాత్రను చేశారు. ఈ సమయంలో అ వర్గాల ప్రజలను ఆయన కలుసుకున్నారు. తాజాగా మళ్లీ భారత్ జోడో న్యాయ్ యాత్ర పేరుతో మళ్లీ ప్రజల మధ్యకు వస్తున్నారని తెలిపారు. రాహుల్ భారత్ జోడో న్యాయ యాత్ర విజయవంతంగా ముగించాలని జిల్లా కాంగ్రెస్ తరపున కోరుతున్నట్టు తెలిపారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ పేదలు ఆత్మగౌరవం కోల్పోయారని నిరుద్యోగంతో యువత కలలు కలగానే మిగిలి పోయాయని మహిళలు తమకు దక్కాల్సిన గౌరవం కోసం తహతహలాడుతున్నారని అన్నారు. అలాగే రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మాజీ చీఫ్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా రెజ్లర్ల నిరసన కోవిడ్ సమయంలో పెద్ద ఎత్తున దహన సంస్కారాలు పార్లమెంట్లో ఎంపీలు తమ సస్పెన్షన్కు వ్యతిరేకంగా నిరసన తెలిపటం లాంటి సంఘటనలు చాలా జరిగాయన్నారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన సమాచార హక్కు విద్యాహక్కు చట్టాలు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వంటి ప్రతిష్ఠాత్మక చట్టాలకు పాతర వేసి ఎన్డీఏ ప్రభుత్వం బడా పారిశ్రామికవేత్తలకు దేశ సంపదను దోచి పెడుతోందని ఆరోపించారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరుగుతుందని రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశానికి వేసిన సంకెళ్లు తొలగిపోనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి జిల్లా ఓ బి సి సెల్ అధ్యక్షులు ఖమ్మం నియోజకవర్గ పిసిసి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం జిల్లా మహిళా కాంగ్రెస్ మైనారిటి సేవాదళ్ అధ్యక్షులు కొత్తా సీతారాములు దొబ్బల సౌజన్య సయ్యద్ ముజాహిద్ హుస్సేన్ సయ్యద్ గౌస్ కార్పొరేటర్ల మలీదు వేంకటేశ్వర్లు లకావత్ సైదులు నాయక్ మిక్కిలినేని మంజుల కమర్తపు మురళి మిక్కిలినేని నరేందర్ పల్లెబోయిన భారతిచంద్రం షేక్ నాగుల్ మీరా జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్ వడ్డేబోయిన నరసింహరావు వడ్డేబోయిన శంకర్ మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు రషీద్ జిల్లా ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ వాసిం ఏలూరి రవికుమార్ కొట్టెముక్కల నాగేశ్వరరావు రఘునాథపాలెం మండల అధ్యక్షులు భూక్యా బాలాజి ఓబిసి అధ్యక్షులు నరాల నరేష్ బాణాల లక్ష్మణ్ నగర కాంగ్రెస్ నాయకులు గడ్డం వెంకటయ్య కాలంగి కనకరాజు సంపటం నరసింహరావు దొన్వాన్ వెంకట్రావు నుకారాపు వేంకటేశ్వర్లు షేక్ అబ్దుల్ రెహమాన్ జ్యోతి దామా స్వరూప సుగుణ తవిడబోయిన రవి ముజాహిద్దిన్ షేక్ జానిమియా మియాభాయ్ మహమూద్ జెర్రిపోతుల అంజనీ బోయిన వేణు సుదర్శన్ ఉన్నం రాజశేఖర్ బీరెడ్డి రమేశ్ రమేష్ పర్వత శ్రీనివాస్ గడ్డికొప్పుల ఆనందరావు కందుల శ్రీను కొలిపొంగు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అధ్యక్షుడిగా మాదాసు బాలకృష్ణ



**చేర్యాల,జనవరి 15 అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని వేచరేణి గ్రామానికి చెందిన మాదాసు బాలకృష్ణ యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులయ్యారు. యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ నేషనల్ ప్రెసిడెంట్ ఆరుట్ల అంజిరెడ్డి మరియు నేషనల్ ఫౌండర్ చైర్మన్ కటకం శ్రీనివాస్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని మాదాసు బాలకృష్ణకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మాదాసు బాలకృష్ణ మాట్లాడుతూ ప్రజల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తూ, సంఘం అభివృద్ధికై కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ జనరల్ సెక్రెటరీ వాడే రామకృష్ణ రెడ్డి, జాతీయ కోశాధికారి బైకన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పెరికేడె గ్రామంలో ఘనంగా. మల్లన్న జాతరలో పాల్గొన్న భక్తులకు శుభాకాంక్షలు..

మైనార్టీ సేల్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ రఫీ..

**వర్ధన్నపేట్, అక్షిత ప్రతినిధి :**



పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండలం పెరికె వేడు గ్రామంలో ప్రతి ఏటా సంక్రాంతి పండుగ రోజున కన్నుల పండుగగా. అంగరంగ.వైభవంగా.జరిగే నేడు మల్లన్న జాతరలో పాల్గొననున్న ఎమ్మెల్యే యాశ్విన్ రెడ్డి.కి స్వాగతం పలుకుతూ.కాంగ్రెస్ పార్టీ రాయపర్తి మండల సీనియర్ నాయకులు పెరికేడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు అందులో భాగంగా. గ్రామ ప్రజలకు భక్తులకు పేరు.పేరునా సంక్రాంతి శు భాకాంక్షలు తెలియజేస్తున్నానని. మైనార్టీ సెల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ రఫీ ప్రకటనలో తెలిపారు..

## పైడిపల్లిలో ముగ్గుల పోటీలు



**వరంగల్ , అక్షిత బ్యూరో:**

గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ పరిధిలోని పైడిపల్లిలో సోమవారం సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు జన్ను అరుణాకర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు..ఈసందర్భంగా అరుణాకర్ మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలిచిన అశ్విత (మొదటి బహుమతి) మానస, సంధ్య ( రెండవ బహుమతి) శ్రావిక సుమలత రమ్య లకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టు బాలరాజు, ఇట్యాల సతీష్, లింగ సంపత్, బాలరాజు,శ్రీపతి రాజు, ప్రసన్న, శ్రీకాంత్, చంద్రయ్య, బ్రహ్మేంద్ర, చిన్న సంపత్, విజయ్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లిలో బస్టాండ్ లేక ప్రయాణీకుల అవస్థలు

-కనీసం బస్ షెల్టర్ దిక్కులేకపాయె

-ఏండకు వానకు ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు

-మంత్రి పోంగులేటీ పట్టించుకునేనా....?



సెంటర్ లో అటు





**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో బస్టాండ్ లేక ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఊరి బయట బస్టాండ్ నిర్మించినా గ్రామీణ సర్వీస్ లు రద్దు తో బస్టాండ్ ప్రవేట్ వ్యక్తులకు లీజు కి ఇచ్చారు. ఏంతో చారిత్రక ప్రాధాన్యం ఉన్న నేలకొండపల్లి లో బస్సుల కోసం సెంటర్లో నిలబడాల్సిన పరిస్థితి ఉంది. కనీసం నిలబడదామంటే చోటు కుడా లేదు. షాపుల ముందు రెంట్లకు ఇచ్చేస్తున్నారు. ప్రధాన సెంటర్ కావటంతో ప్రయాణీకులు ఏక్కువ మంది పీయస్సార్ సెంటర్ నుండే ఆర్టీసీ బస్సులు ఆటోలు ఏక్కుతారు. దీంతో సెంటర్లో ఏండకు వానలకు మహిళలు వృద్దులు గర్భిణీ స్త్రీలు కాసేపు కుర్చుందామంటే కనీసం కాసింతా జాగైనా లేదు. ప్రజా ప్రతినిధులు స్వచ్చంద సంస్థలు సైతం ప్రయాణీకులు నిలబడేందుకు కనీసం బస్ షెల్టర్ నిర్మించటం లేదని మండల ప్రజలు వాపోతున్నారు. గత ఎమ్మేల్యే దృష్టికి పీయస్సార్ కోదాడ ఇటు ఖమ్మం బస్సులు ఆగు ఆర్ అండ్ బి రోడ్డు స్థలంలో బస్ షెల్టర్ నిర్మించండని ఏన్ని సార్లు వినతించినా పట్టించుకున్నా పాపాన పోలేదు. గుళ్ళ కు లక్షలు కోట్లు వెచ్చించాడు కాని ఐదేండ్లలో నేలకొండపల్లిలో మండల కేంద్రంలో ప్రయాణీకులకు కనీసం ఒక్క బస్ సెల్టర్ నిర్మించలేదు. పాలేరు ఎమ్మెల్యేగా మంత్రిగా ఉన్న పోంగులేటి శ్రీనివాసరెడ్డి అయినా చోరవ తీసుకుని నేలకొండపల్లి పీయస్సార్ సెంటర్లో బస్ షెల్టర్ నిర్మించి ప్రయాణీకుల సమస్యలు తీర్చాలని మండల వాసులు కోరుతున్నారు.

## అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు



**గోవిందరావుపేట,అక్షిత ప్రతినిధి**

మండల ప్రజలు సోమవారం సంక్రాతి సంబరాలు అంబరాన్ని అంటే విధంగా జరుపుకున్నారు గ్రామాల్లోఉదయం అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. చిన్నారులు గాలిపతాలు ఎగురావేస్తూ కేరింతల నడుమ సంబరాలు చేసుకున్నారు. ఉదయాన్నే భోగి మంటలు వెలిగించడంతో సంబరాలను ఏర్పాటు చేసిన భోగి మంటలు, పండుగ వాతావరణంను తలపించేలా రంగ వల్లులు, చెరుకు గడల అలంకరణ, అతిధులకు సన్నాయి మేళాలతో స్వాగతం, గంగిరెద్దుల, డప్పు కళాకారుల విన్యాసాలు, కోడి పుంజుల ఆటలు, చిన్నారులకు భోగి పండ్లతో వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలు పండగ వాతావరణం తెచ్చింది. ప్రతి రైతు తన పంట చేతికి వచ్చిన సందర్భంగా ఆనందంగా జరుపుకొనే పండుగ సంక్రాంతి ప్రముఖ మైనది. సంక్రాతి తెలుగు ప్రజల పండుగ సంక్రాంతికి గ్రామీణ ప్రాంతాలలో జరిగే పండుగ శోభను సంతరించు కూన్నాయి.

## జగన్ రెండవసారి సీఎం కావాలి.

సిద్దేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు.

జగన్ వీరాభిమణి బొడ్డు ప్రవీణ్

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కొడువటూరు గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన సిద్దేశ్వర స్వామి ఆలయంలో జగనన్న రెండవసారి సీఎం కావాలని ఆ దేవుడు ఆశీస్సులు ప్రజల దీవెనలు జగనన్న మీద సంపూర్ణంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోజగనన్న మీద అనేక కుట్రలు జరుగుతున్నప్పటికీ జగనన్న మీదనే ప్రజలే నా నమ్మకం వారే నా ధైర్యం నమ్ముతున్నటువంటి వ్యక్తి జగనన్న ఎవరో చేయనటువంటి పథకాలు మాజీ సీఎంరాజశేఖర్ బిడ్డ జగనన్న మాత్రమే సాధ్యమైతున్నాయి అనిప్రజల ఆశీస్సులు దేవుడు ఆశీస్సులు



జగనన్న పై ఉండాలని పుణ్యక్షేత్రమైన కురోటూరు సిద్దేశ్వర స్వామిఆశీర్వాదాలు తీసుకోవడం జరిగినది రెండవసారి జగనన్న తప్పకుండా సీఎం అవుతాడని రెండు రాష్ట్రాల ప్రజల నమ్మకం జగనన్న అభిమానిగా 14 సంవత్సరాలుగా జగనన్న అభిమానిగా అనే కార్యక్రమాలు చేస్తూ ఉన్నాను కొడువటూరులో జగనన్న మొదటిసారి సీఎం కావాలని అక్కడ ముక్కోవడం జరిగినది మల్ల సీఎం కావాలని రెండవసారి మొక్కుకోవడంసంక్రాంతి రోజు దేవుడు ఆశీస్సులు జగనన్న పై ఉండాలని జగనన్న సీఎం కావాలని ముక్కోవడం జరిగినది ఈ కార్యక్రమంలో జగనన్న అభిమాని, తదితరులు పాల్గొన్నారు.

## అక్షిత అక్షరం... ప్రజాయుధం...

జడ్ పిటిసి సైదులు

**మాడుగులపల్లి, అక్షిత ప్రతినిధి :**

అక్షిత అక్షరం... ప్రజాయుధంలా పరిడవిల్లుతుందని మాడుగులపల్లిజడ్ పిటిసి పుల్లెంల సైదులు అన్నారు. సోమవారం మండలకేంద్రంలో అక్షిత స్టాఫ్ రిపోర్టర్ దర్శనపు రాంబాబు ఆధ్వర్యంలో అక్షిత తెలుగు జాతీయ దినపత్రిక 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. వివిధ ప్రధాన స్రవంతి కల్గిన పత్రికల్లో విశిష్ట సేవలందించిన అనుభవంతో చీఫ్ ఎడిటర్ దాస్ మాతంగి సారథ్యంలో గత పదిహేనేళ్లుగా అక్షిత అక్షర సమరం మోగిస్తుందన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించే వేదికగా అక్షిత అక్షర యజ్ఞం సాగిస్తుందన్నారు. నిజాలను నిర్భయంగా... స్వేచ్ఛగా రాస్తూ ప్రజల సమస్యలకు వాస్తవ దర్పణం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కందిమల్ల నరేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి కట్ట దామోదర్ రెడ్డి, మడుగులపల్లి









గ్రామ శాఖ అధ్యక్షుడు పుల్లెంల ఏడుకొండలు,ఎరుకలు వెంకన్న,దాచారం శ్రీను, మల్లెపల్లి వెంకన్న,పగిడిపల్లి నాగేందర్,మల్లికార్జున్,ఇంద్ర, మాడుగుల పల్లి అక్షిత రిపోర్టర్ దర్శనం రాంబాబుతదితరులు పాల్గొన్నారు.



## కత్రం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ ఎన్నారై ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు

**కోదాడ అక్షిత ప్రతినిధి**


కత్రం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ ఎన్నారై కృషి అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందారావు ముత్తవరపు పాండురంగారావు మహబూబ్ జానీ అన్నారు కత్రం ప్రీమియర్ లీగ్ టు విజేతలకు ఆయన బహుమతులు అందజేసి మాట్లాడారు ఈ ప్రీమియర్ లీగ్ లో 40 చెట్లు క్రికెట్ పోటీల్లో పాల్గొనగా బైపాస్ 11 లాజర్ టీం మదర్ బాయ్స్ సాలార్జింగ్ పేట జట్టు ద్వితీయ బహుమతి గెలుచుకున్నట్టు నిర్వాహకులు తెలిపారు ఈ బహుమతులను మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చంద్రావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మహబూబ్ జానీ చేతుల మీదుగా విజేతలకు అందజేశారు ఈ కార్యక్రమంలో వంగవీటి రామారావు ఎంపీపీ వెంకటేశ్వరరావు జడ్పిటిసి ఉమా శ్రీనివాస్ రెడ్డి ఈదుల కృష్ణయ్య బుర్ర ప్రమోద్ రెడ్డి నరేష్ ఆర్గనైజర్లు మోహన్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి నరేష్ బాబు రెడ్డి సీతారామిరెడ్డి పుల్లారావు పట్టాభి రెడ్డి జ్ఞానేందర్ రెడ్డి ఉప్పల నరసింహారావు కృష్ణాపురం యూత్ సభ్యులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

**సంపాదకీయం...**

# భోగి మంటల వెనుక బోలెడు కథలు



పెద్ద పండుగగా జరుపుకునే మూడు రోజుల సంక్రాంతి పండుగలో మొదటి రోజును మనం భోగి పండుగగా జరుపుకుంటాం. దక్షిణాయనంలో సూర్యుడు రోజురోజుకి భూమికి దక్షిణం వైపుగా కొద్దికొద్దిగా దూరమవుతూ దక్షిణార్ధగోళంలో భూమికి దూరం అవడం వలన భూమిపై బాగా చలి పెరుగుతుంది. ఈ చలి వాతావరణాన్ని తట్టుకునేందుకు ప్రజలు సెగ కోసం భగభగ మండే చలిమంటలు వేసుకుంటారు.అంతేకాకుండా దక్షిణాయనంలో ప్రజలు తాము పడిన కష్టాలను, బాధలను అగ్నిదేవుడికి ఆహుతి చేస్తూ, రాబోయే ఉత్తరాయణంలో సుఖసంతోషాలను ఇమ్మని కోరుతూ వేసే మంటలు భోగి మంటలు అంటారని మనకు తెలిసిందే. మరైతే ఈ పండుగ రోజున భోగి మంటలు ఎందుకు వేస్తారో వాటి పురాణం మరియు శాస్త్రీయ కారణాలు తెలుసుకుందాం.'భుగ్' అనే సంస్కృత పదం నుండి భోగి అనే పదం వచ్చింది. భోగం అంటే సుఖం. పూర్వం ఈ దినమే శ్రీ రంగనాథస్వామిలో గోదాదేవి లీనమై భోగాన్ని పొందిందని, దీని సంకేతంగా భోగి పండగ ఆచరణలోకి వచ్చిందనేది పురాణగాథ. శ్రీ మహావిష్ణువు వామన అవతారంలో బలి చక్రవర్తిని పాతాళంలోకి తొక్కిన పురాణగాథ కూడా ఉంది. అయితే తరువాత బలి చక్రవర్తిని పాతాళరాజుగా ఉండమని, ప్రతి సంక్రాంతికి ముందు రోజున పాతాళం నుండి భూలోకానికి వచ్చి ప్రజల్ని ఆశీర్వదించమని వరమివ్వడం జరిగిందట. బలిచక్రవర్తి రాకను ఆహ్వానించడానికి భోగి మంటలు వేస్తారని మన పురాణాల్లో చెప్పబడింది. కృష్ణుడు ఇంద్రుడికి గుణపాఠం చెప్పేందుకు గోవర్ధన పర్వతం ఎత్తిన పవిత్రమైన రోజూ ఇదే. శాపవశంగా పరమేశ్వరుని వాహనమయిన బసవన్న రైతన్నకు అండదండగా నిలిచేందుకు భూమికి దిగి వచ్చిన రోజు ఇదేనని మరో గాథ.

సాధారణంగా అందరూ చెప్పేది, ఇది చలికాలం కనుక వెచ్చదనం కోసం మంటలు వేస్తారని. కానీ నిజానికి భోగి మంటలు వెచ్చదనం కోసం మాత్రమే కాదు, ఆరోగ్యం కోసం కూడా. ధనుర్మాసం నెలంతా ఇంటిముందు పెట్టిన గొబ్బెమ్మలను పిడకలుగా చేస్తారు. వాటినే ఈ భోగి మంటలలో వాడుతారు. దేశీ ఆవు పేడ పిడకలని కాల్చడం వలన గాలి శుద్ధి అవుతుంది. సూక్ష్మక్రిములు నశిస్తాయి. ప్రాణవాయువు గాలిలోకి అధికంగా విడుదల అవుతుంది. ఆ గాలి పీల్చడం ఆరోగ్యానికి మంచిది. చలికాలంలో అనేక వ్యాధులు వ్యాపిస్తుంటాయి. ముఖ్యంగా శ్వాసకు సంబంధించిన అనేక రోగాలు పట్టి పీడిస్తాయి. వాటికి ఔషధంంగా ఇది పని చేస్తుంది. భోగి మంటలు పెద్దవిగా రావడానికి అందులో రావి, మామిడి, మేడి మొదలైన ఔషధ చెట్ల బెరడులు వేస్తారు. అవి కాలడానికి ఆవు నెయ్యిని వేస్తారు. అగ్నిహోత్రంలో వేయబడిన ప్రతి 10 గ్రాముల దేశి ఆవు నెయ్యి నుంచి బోలెడు ప్రాణవాయువు విడుదల అవుతుందట.ఈ ఔషధ మూలికలు ఆవు నెయ్యి, ఆవు పిడకలని కలిపి కాల్చడం వలన విడుదల అయ్యే పొగ అతి శక్తివంతమైంది. మన శరీరం నాడులలోకి ప్రవేశించి శరీరాన్ని శుభ్ర పరుస్తుంది. ఒకరికి రోగం వస్తే దానికి తగిన ఔషధం ఇవ్వవచ్చు. అదే అందరికీ వస్తే ఔషధం సమకూర్చడం దాదాపు అసాధ్యం. ఇదంతా ఆలోచించిన మన పెద్దలు భోగి మంటల సంప్రదాయాన్ని తెచ్చారు. దాని నుండి వచ్చే పొగ అందరికి ఆరోగ్యాన్ని ఇస్తుంది. కులాలకు అతీతంగా అందరూ ఒక చోట చేరడం వల్ల ప్రజల మధ్య దూరాలు తగ్గుతాయి. ఇది ఒకరకంగా అగ్నిదేవుడి ఆరాధనా, మరోరకంగా గాలిని శుద్ధి చేస్తూ వాయుదేవునికి ఇచ్చే గౌరవం కూడా.కాని ఈ రోజుల్లో కొందరు రబ్బరు టైర్లను పెట్రోలు పోసి తగులబెట్టి భోగిమంటలు అంటున్నారు. కానీ దీనివల్ల విషవాయువులను పీలుస్తూ, కాలుష్యాన్ని ఎగదోస్తూ మన ఆరోగ్యాన్ని పాడుచేసుకోవడమే అవుతుంది. ఇక భోగి మంటల్లో పనికిరాని వస్తువులను వేసి కాల్చాలి అంటుంటారు. పనికిరాని వస్తువులు అంటే ఇంట్లో ఉండే ప్లాస్టిక్ కవర్లు, వైర్లు లాంటివి కావు అని తెలుసుకోవాలి. నిజానికి భోగి మంటల్లో కాల్చాల్సింది పాత వస్తువులని కాదు, మనలోని పనికి రాని అలవాట్లు, చెడు లక్షణాలు. అప్పుడే మనకున్న పీడలు పోయి మానసిక ఆరోగ్యం, విజయాలు వస్తాయి.

# హలో.. ఇస్మార్ట్ ఇన్వెస్టర్

## పెట్టుబడులపై ఈ ఏడాది ప్లానేంటి?

కొత్త సంవత్సరం మొదలైంది. గత ఏడాది అనుభవాలు.. వాటి నుంచి నేర్చుకున్న పాఠాలు ఇంకా మన ముందు కనిపిస్తూనే ఉన్నాయి. వృత్తిగత, వ్యక్తిగత జీవితాల విషయంలో ఎలాంటి ప్రణాళిక అవసరమో.. ఫైనాన్షియల్ టార్గెట్‌లను కూడా అంతే పద్ధతిగా చేరుకోవాల్సి ఉంటుంది. ఆర్థిక లక్ష్యాలను చేధించే క్రమంలో ఏడాది మొదట్లోనే పక్కాగా ప్లాన్ చేసుకోవడం ఉత్తమం.

ప్రపంచ పరిణామాల నేపథ్యంలో ఎప్పటికప్పుడు మనం వ్యూహాలను మార్చుకోవాల్సి ఉంటుంది. అప్పుడే సక్సెస్‌ఫుల్, స్మార్ట్ ఇన్వెస్టర్ అనిపించుకుంటాం. ఈ క్రమంలో 2024లో ఉన్న పెట్టుబడి మార్గాలు ఏమేం ఉన్నాయో చూద్దాం..

## స్టాక్ మార్కెట్లు

నిరుడు దేశీయ స్టాక్ మార్కెట్లలో నిఫ్టీ 20 శాతం వరకూ రాబడిని అందించింది. ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికలు, కొత్త ప్రభుత్వ ఏర్పాటు, సంస్కరణలు, విదేశీ మదుపరుల పెట్టుబడులు వంటివి ప్రధానంగా మార్కెట్లపై ప్రభావం చూపిస్తాయనుకోవచ్చు. డిసెంబర్‌లో రికార్డు స్థాయిలో 42 లక్షల డీమ్యాట్ ఖాతాలు ఓపెన్ అయ్యాయి. ఇదో ఆల్‌టైం రికార్డ్. దేశీయ మ్యూచువల్ ఫండ్స్ నిర్వహణలో సుమారు రూ.15 లక్షల కోట్ల ఆస్తులున్నాయి. వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు, ప్రత్యక్ష పన్నుల్లో వృద్ధి తదితర గణాంకాలు కూడా బాగానే ఉన్నాయి. అయితే స్మాల్, మిడ్‌క్యాప్ స్టాక్స్‌లో విపరీతమైన ఉత్సాహం కనిపిస్తోంది. బీఎస్ఈలో రికార్డు స్థాయిలో స్టాక్స్ అప్పర్ సర్క్యూట్స్ దగ్గర లాక్ అవుతున్నాయి. ఇది కాస్త రిస్కీగా కనిపిస్తోంది. దీంతో 2021-23 మధ్య వచ్చిన లాభాలు ఈసారి నిఫ్టీలో వచ్చేట్టు కనిపించడం లేదనే చెప్పాలి. సింగిల్ డిజిట్ లాభాలకు పరిమితం కావచ్చని రీసెర్చ్ సంస్థలూ అంచనా కడుతున్నాయి. కాబట్టి నిపుణుల సలహాలతో ముందుకెళ్తే ఆకర్షణీయ ఫలితాలను అందుకోవచ్చు.

## బాండ్లు-డిపాజిట్లు

బాండ్లు, డిపాజిట్లపై పెట్టుబడులనూ పరిశీలించవచ్చు. ప్రస్తుతం ఆయా బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్ల (ఎఫ్‌డీ)పై ఆకర్షణీయమైన వడ్డీరేట్లనే ఇస్తున్నాయి. 7.5 శాతం నుంచి 9 శాతం వరకున్నాయి. అయితే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఈ ఏడాది వడ్డీరేట్ల విషయంలో మెత్తబడుతుందన్న అంచనాలున్నాయి. ఇదే జరిగితే ఎఫ్‌డీలపై వడ్డీరేట్లు తగ్గవచ్చు. అయినప్పటికీ రక్షణాత్మక పెట్టుబడుల్లో ఈ డిపాజిట్లకు స్థానం ఉండనే ఉంటుంది. బాండ్ల విషయానికొస్తే.. వీటిపై పెట్టుబడులకు పన్ను మినహాయింపులనూ పొందవచ్చు. ఆర్బీఐ జారీచేసే బాండ్లను పరిశీలించవచ్చు. అలాగే ఇతర సంస్థల బాండ్లనూ ఎంచుకోవచ్చు. అయితే గతంలో వాటి రాబడులు ఎలా ఉన్నాయన్న దానిపై విశ్లేషించి ఓ నిర్ణయం తీసుకోవడం ఉత్తమం.

## చివరగా..


జీవిత బీమా, ఆరోగ్య బీమాలకూ పెద్దపీట వేయండి. ఇటు పెట్టుబడిగా, అటు మన కుటుంబాలకు ఆసరాగా కూడా వీటిని పరిగణించి ఓ నిర్ణయం తీసుకోండి. రేపటి రోజన్నది ఎలా ఉంటుందో మనకు తెలియదు. మనం లేని లోటును మనవారికి నేడు మనం చేసే ఈ బీమానే తీర్చగలదు.-నాగేంద్రసాయి కుందవరం

## బంగారం

2023లో బంగారంపై పెట్టుబడులు 13 శాతం లాభాలను ఇచ్చాయి. గత పదేండ్లలో ఎంసీఎక్స్ గోల్డ్ 119 శాతం రాబడులను అందించింది. 20 ఏండ్లలో యావరేజ్ రిటర్న్స్ 12 శాతం వరకూ వర్కవుట్ అయ్యాయి. అమెరికాలో వడ్డీరేట్ల తగ్గింపు అంచనాలు, ఉక్రెయిన్-రష్యా యుద్ధం, యూఎస్-రష్యాల్లో ఎన్నికలు, రూపాయి మారకం విలువలో ఒడిదుడుకులు వంటి అనేక అంశాలు బంగారంపై ప్రభావాన్ని చూపించబోతున్నాయి. పైగా అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ బంగారం ధర 2000 డాలర్లపైనే స్థిరంగా ట్రేడవుతోంది. దీంతో యూఎస్ బాండ్ ఈల్డ్స్, ఈక్విటీల్లోకి నిధులు వంటి అంశాలెన్నో కూడా పసిడిపై ప్రభావం చూపించే అవకాశం ఉన్నది. ఈ ఏడాది 10 గ్రాముల 24 క్యారెట్ గోల్డ్ రూ.70-71వేల వరకూ వెళ్లే అవకాశాలున్నాయని టెక్నికల్ అనలిస్టులు అంచనా వేస్తున్నారు. కనుక మన పొదుపులో గరిష్ఠంగా 5-10 శాతం వరకూ గోల్డ్‌వైపు మళ్లించవచ్చు. అది కూడా సావరిన్ గోల్డ్ బాండ్స్, గోల్డ్ ఈటీఎఫ్‌ల వంటివి ఇంకా బెటర్.

## రియల్ ఎస్టేట్

కరోనాకు ముందుతో పోల్చితే ఆ తర్వాతే దేశీయ నిర్మాణ రంగంలో ఉత్సాహం కనిపిస్తున్నది. హైదరాబాద్‌తోపాటు ముంబై, ఢిల్లీ, గుర్గావ్, బెంగళూరు నగరాల్లో రెసిడెన్షియల్ సేల్స్ రికార్డులు కొట్టాయి. ప్రాపర్టీ కన్సల్టెంట్ల విశ్లేషణల ప్రకారం హౌజింగ్ సేల్స్‌లో గత ఏడాది హైదరాబాద్‌లో సుమారు 49 శాతం వృద్ధి నమోదైంది. అయితే రాష్ట్రంలో ప్రభుత్వ మార్పు నేపథ్యంలో కొత్త సర్కారు విజన్‌పై ఇంకా క్లారిటీ రావాల్సి ఉన్నది. దీంతో అప్పటిదాకా రియల్ ఎస్టేట్ రంగంలో కనీసం 9 నెలలపాటు స్తబ్ధత ఉండొచ్చనేది రియల్ ఎస్టేట్ రంగ నిపుణుల మాట. కమర్షియల్-అగ్రి థీమ్స్‌పై కూడా ఆసక్తి పెరుగుతోంది. కనుక ట్రెండ్‌నుబట్టి ముందుకెళ్తే మెరుగైన రాబడులను పొందవచ్చు.



## 72-114 ఫార్ములా ఇదీ..

### రకరకాల పెట్టుబడులపై వచ్చే రాబడి అంచనాకు సూత్రం

సంపాదించే ప్రతీ వ్యక్తి తన కష్టార్జితాన్ని సురక్షితమైన చోటనే ఉంచాలనుకుంటాడు. పిల్లల విద్య, పెండ్లి కోసమో.. తన పదవీ విరమణ అనంతర జీవితావసరాల కోసమో పొదుపు-పెట్టుబడులకు దిగుతూ ఉంటాడు. అయితే ఇదే సమయంలో రాబడులపై ఓ అంచనా లేక సతమతమయ్యేవారు ఎందరో. కానీ అందుకో లెక్కుంది. అదే రూల్ 72, రూల్ 114 ఫార్ములా. రూల్ 72తో మీరు పెట్టుబడి పెట్టేది రెట్టింపు కావడానికి ఎంత సమయం పడుతుందో తెలుసుకోవచ్చు. అలాగే రూల్ 114తో మూడింతలయ్యేందుకు పట్టే కాలాన్ని అంచనా వేయవచ్చు.రూల్ 72 ఫార్ములాను అర్థం చేసుకోవడానికి మీ పెట్టుబడిపై మీకొచ్చే రిటర్న్‌ను 72తో భాగించాలి. ఉదాహరణకు మీరు ఏటా లక్ష రూపాయలను పెట్టుబడిగా పెడుతున్నారు. దానిపై 8 శాతం వార్షిక రిటర్న్‌ను అందుకుంటున్నారు. ఇప్పుడు 72ను 8 భాగాలుగా విభజిస్తే 9 వస్తుంది. అంటే మీరు పెట్టే పెట్టుబడులు 9 ఏండ్లకు రెట్టింపు అవుతాయన్నమాట. మీ ప్రతీ లక్ష రూపాయలు 9 ఏండ్ల తర్వాత రూ.2 లక్షలుగా మారుతుంది. ఒకవేళ మన పెట్టుబడులు ఎప్పుడు నాలుగింతలవుతాయని తెలుసుకోవాలంటే.. అప్పుడు 72కు బదులు 144ను వినియోగించాలి.144 ను 8 భాగాలుగా విభజిస్తే 18 వస్తుంది. అంటే 18 ఏండ్ల తర్వాత మీ లక్ష రూపాయలు.. రూ.4 లక్షలవుతుంది. ఒకవేళ ప్రతీ త్రైమాసికానికి మీ పెట్టుబడిపై 3 శాతం వడ్డీ అందితే 72ను 3 భాగాలుగా విభజించాలి. అంటే 24 త్రైమాసికాలు లేదా 6 ఏండ్లలో మీ పెట్టుబడి రెట్టింపవుతుందనుకోవచ్చు. అయితే దీనికీ ఓ పరిమితి ఉన్నది. 5 నుంచి 12 శాతం శ్రేణిలో రిటర్న్స్ ఉంటేనే ఈ ఫార్ములా పనిచేస్తుంది. ఒకవేళ ఈ శ్రేణిలో లేకపోతే రూల్ 71, 73, 74ను వాడుకోవచ్చు. వడ్డీరేటులో పెరిగే ప్రతీ 3 శాతం పాయింట్లకు 72కు 1 చొప్పున కలుపుతూ పోయి ఫార్ములాను ప్రయోగించాలి. ఉదాహరణకు మీ పెట్టుబడిపై 15 శాతం రిటర్న్స్ లభిస్తే.. 73ను 15 భాగాలుగా విభజించాలి. దీన్నిబట్టి దాదాపు ఐదేండ్లలో మీ పెట్టుబడులు రెట్టింపవుతాయన్నమాట. అలాగే ఈ ఫార్ములాతో కచ్చితమైన రిటర్న్‌ను అంచనా వేయలేమన్న సంగతి మరువద్దు. అటుఇటుగా సదరు మొ త్తాలను అందుకోవడానికి వీలుంటుంది.

#### 114 ఫార్ములా..

ఈ ఫార్ములాను మన పెట్టుబడులు ఎప్పుడు మూడింతలవుతాయో తెలుసుకోవడానికి వినియోగించవచ్చు. ఉదాహరణకు లక్ష రూపాయల పెట్టుబడిపై 12 శాతం రిటర్న్స్ వస్తుంటే.. 114ను 12 భాగాలుగా విభజించాలి. అప్పుడు 9.5 ఏండ్లలో పెట్టుబడులు మూడింతలవుతాయన్న అంచనాకు రావచ్చు. అలాగే ఈ ఫార్ములా ప్రకారం మన పెట్టుబడులు 6 ఏండ్లలో రెట్టింపు, 12 ఏండ్లలో నాలుగింతలవుతాయి. 9 శాతం వడ్డీ వస్తే పెట్టుబడి రెట్టింపునకు 8 ఏండ్లు పడుతుంది. 16 ఏండ్లలో నాలుగింతలువుతుంది.

#### ద్రవ్యోల్బణం ఎఫెక్ట్..

ఇక మీ పొదుపును ద్రవ్యోల్బణం ఎలా మింగేస్తుందో కూడా ఈ ఫార్ములాలతోనే తెలుసుకోవచ్చు. అందుకు ద్రవ్యో ల్బణం రేటుతో రూల్ 72, రూల్ 114ను ద్రవ్యోల్బణంతో లెక్కించాలి. ఉదాహరణకు ద్రవ్యోల్బణం 6 శాతంగా ఉంటే.. 72ను 6 భాగాలుగా విభజించాలి. 12 వస్తుంది. దీంతో మీరు పెట్టిన పెట్టుబడుల విలువ 12 ఏండ్ల తర్వాత సగానికి పడిపోతుందనుకోవచ్చు.

## బ్రేక్‌అవుట్ మార్కెట్

### మార్కెట్ పల్స్



ఇన్ఫోసిస్, టీసీఎస్ ఫలితాల ప్రభావంతో జరిగిన భారీ షార్ట్ కవరింగ్‌తో 2 వారాల శ్రేణి నుంచి మార్కెట్ బ్రేక్‌అవుట్ సాధించింది. 21,928 పాయింట్ల కొత్త స్థాయిని తాకిన ఎన్ఎస్ఈ నిఫ్టీ గతవారం 184 పాయింట్లు లాభపడి 21,895 వద్ద ముగిసింది. డిసెంబర్ 28 నుంచి 21,500-21,800 శ్రేణి మధ్య హెచ్చుతగ్గులకు లోనవుతున్నదని, శుక్రవారం 21,800 స్థాయిని బేర్స్ నుంచి బుల్స్ చేజిక్కించుకున్నారని సామ్కో సెక్యూరిటీస్ సీఈవో జిమిత్ మోది చెప్పారు. అయితే రెలిటివ్ స్ట్రెంత్ ఇండెక్స్ బేరిష్ డైవెర్జన్స్ ప్రదర్శిస్తున్నదని, వీక్లీ చార్టు ల్లో నిఫ్టీ బలహీనతను సూచిస్తున్నదని హెచ్చరించారు. డెయిలీ, వీక్లీ టైమ్ ఫ్రేమ్‌ల్లో బ్రేక్‌అవుట్ జరిగినందున, ఈ వారం పెరిగే అవకాశం ఉన్నదని యాక్సిస్ సెక్యూరిటీస్ రీసెర్చ్ హెడ్ రాజేశ్ అంచనా వేశారు.

#### మద్దతు 21,750-21,800

గత రెండు వారాల శ్రేణిలో అప్పర్‌బ్యాండ్ 21,800 స్థాయిని చేధించినందున, ఈ వారం ఇదే స్థాయి తక్షణ మద్దతుగా నిలుస్తుందని జిమిత్ మోది విశ్లేషించారు. తదుపరి కొనుగోళ్లతో 22,000కు వెళ్లవచ్చన్నారు. ఆపై మరింత ర్యాలీకి వీలుందన్నారు. ఆప్షన్ రైటింగ్ యాక్టివిటీ ప్రకారం ఈ వారం తొలుత 22,000 పాయింట్ల వద్దకు చేరవచ్చని, దీన్ని బలంగా దాటితే 22,200 పాయింట్లను అందుకోవచ్చని రాజేశ్ పాల్వియా అంచనా వేశారు. 21,750 పాయింట్ల స్థాయి వద్ద లభించబోయే మద్దతు మార్కెట్‌కు కీలకమని చెప్పారు.

## ట్యాక్స్-సేవింగ్ ఎఫ్‌డీలు

### 7 శాతం వరకు వడ్డీరేటు

బ్యాంకుల్లో ట్యాక్స్-సేవింగ్ ఫిక్స్‌డ్ డిపాజిట్ల (ఎఫ్‌డీ)తో అధిక వడ్డీ, పన్ను ఆదా ప్రయోజనాలను పొందవచ్చు. ఆదాయ పన్ను (ఐటీ) చట్టం 1961లోని సెక్షన్ 80సీ కింద ఏటా రూ.1.5 లక్షల వరకు పన్ను ఆదా చేసుకోవచ్చు. అయితే పాత పన్ను విధానాన్ని ఎంచుకున్నవారికే ఈ సౌలభ్యం ఉంటుంది. ఇక ఈ ఎఫ్‌డీ ఖాతాపై ఐదేండ్ల లాకిన్ పీరియడ్ ఉంటుంది. ఈ సమయంలో విత్‌డ్రాకు వీలుండదు. రుణాలనూ తీసుకోలేము. టీడీఎస్ రూల్స్, రెగ్యులేషన్లకు లోబడి ఎఫ్‌డీ ఉంటుంది. ఫామ్ 15హెచ్/15జీ సమర్పిస్తే మనం పొందే వడ్డీపై టీడీఎస్ ఉండదు. సీనియర్ సిటిజన్లకు అదనంగా అర శాతం వరకు వడ్డీరేటు ఎక్కువగా లభిస్తుంది. కస్టమర్ కోరుకుంటే ఒక శాఖ నుంచి మరో శాఖకు తమ ఎఫ్‌డీని బదిలీ చేసుకోవచ్చు. కాగా, ఎస్బీఐ, పీఎన్‌బీల్లో ఈ ఎఫ్‌డీలపై వడ్డీరేట్లు 6.5 శాతంగా, కెనరా బ్యాంక్‌లో 6.7 శాతంగా ఉన్నాయి. హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ, యాక్సిస్, యెస్ బ్యాంకుల్లో 7 శాతం. కొటక్ మహీంద్రాలో 6. 2 శాతం ఇస్తున్నారు.

# బాల్యంపై భారం మోపొద్దు



**నా 16 ఏండ్ల ఉపాధ్యాయ వృత్తి జీవితంలో తమ పిల్లలను పిల్లల్లాగా అంగీకరించిన తల్లిదండ్రులను చాలా అరుదుగా చూశాను. విద్యా సంస్థల నుంచి బయటికి వచ్చేటప్పుడు తమ పిల్లలు చెక్కిన శిల్పాలలాగా ఉండాలని ప్రతిఒక్కరూ తాపత్రయ పడుతుంటారు. పిల్లల పట్ల వారు అభద్రతా భావంతో ఉంటారు. మన గుర్తింపుల కోసం పాకులాడే క్రమంలో ప్రత్యేకమైన వ్యక్తులకు మనం జన్మనిచ్చామనే విషయాన్ని మర్చిపోతుంటాం. చిన్నారుల మోముల్లోని అమాయకత్వాన్ని చంపి, వారిని ఒత్తిడి కుండలుగా (ప్రెజర్ పాట్) మార్చి మనం నేరస్థులుగా మారుతున్నాం. మనకు జీవితఖైదు విధించినా.. వారి పాలబుగ్గల్లాంటి ముఖాల్లో పువ్వులాంటి తాజాదనాన్ని మళ్లీ తీసుకురాలేం. తమ పిల్లల భవిష్యత్తు గురించి ప్రతిఒక్కరూ ఆందోళన చెందడం సహజమే. పిల్లల భవిష్యత్తు పట్ల ఆందోళన పేరిట మనం వారిపై వయసుకు మించిన భారాన్ని వేస్తున్నాం. అయితే మంచి మార్కులే మంచి జీవితాన్ని ఇస్తుందని మనం భావిస్తుంటాం. కానీ, వారికి మంచి అవకాశాలు, భవిష్యత్తును ఆత్మవిశ్వాసమే ఇస్తుంది. పరీక్షల్లో మంచి మార్కులు సాధించడం కంటే వారి భద్రతే ముఖ్యం కదా.**

పరీక్షల్లో మంచి మార్కులు సాధించే పిల్లలతో తమ పిల్లల్ని పోల్చే తల్లిదండ్రులను తరచూ చూస్తునే ఉంటాం. వారిపై సిలబస్‌ను రుద్దే ప్రయత్నంలో వారిలో ఉండే సృజనాత్మకతను దూరం చేస్తున్నాం. విద్య అనేది చిన్నారులకు అందించే నీరు లాంటిది. మనం దానిలో వేలు పెడితే అది చెడిపోతుంది. పోటీ మంచిది కాదని నేను చెప్పడం లేదు. ఇతరులతో పోటీ చేయవద్దని అసలే చెప్పను. కానీ, పిల్లల వయసుకు మించి భారాన్ని మాత్రం వారిపై వేయవద్దు. వయసుకు మించిన భారాన్ని మోయాలని మాత్రం వారిని ప్రేరేపించకండి. మీరూ ఆశించకండి.తరగతి గదులను పిల్లలకు గుర్తింపునిచ్చే మచ్చలేని పూల తోటలుగానే ఉండనివ్వండి. పాస్ లేదా ఫెయిల్ అనే అంశాలను చిన్నారుల మెదళ్లలోకి ఎక్కించకండి. బాల్యం అనేది ప్రెజర్‌కుక్కర్‌లో ఉడికే గింజలా కాకుండా వేడుకలా ఉండనివ్వండి. 'చిన్నారులకు ఆహ్లాదకరమైన, సంతోషకరమైన జీవితాన్ని ఇస్తాం' అని మనందరం ఈ కొత్త సంవత్సరంలో ప్రతిజ్ఞ చేద్దాం.

# ఆరోగ్యశ్రీపై పట్టింపేది?

పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని గత ప్రభుత్వ హయాంలోనే రూ.10 లక్షల వరకు ఉండేది. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం కూడా ఆరు గ్యారంటీల్లో భాగంగా పరిమితిని రూ.10 లక్షలకు పెంచుతామని చెప్పిన విషయం విదితమే. కానీ, ప్రస్తుతం ఆరోగ్యశ్రీ రోగులకు మందులు కరువయ్యాయి.పంజాగుట్టలోని నిమ్స్ దవాఖానలో ఉన్న ఆరోగ్యశ్రీ రోగుల పరిస్థితి అధ్వానంగా మారింది. కార్పొరేట్ వైద్యాన్ని పేద ప్రజలకు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు చెప్తుంటే.. మరోవైపు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్యం చేయించుకునే రోగులకు సమయానికి కావాల్సిన మందులు అందని పరిస్థితి నెలకొన్నది. ఆరోగ్యశ్రీ పథకంలో రోగులకు మెరుగైన వైద్యం అందడం లేదనేది స్పష్టమవుతున్నది. సంబంధిత వైద్యారోగ్య శాఖ ఉన్నత స్థాయి అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలి. పేద ప్రజలకు అందాల్సిన మెరుగైన వైద్యంలో నిర్లక్ష్యానికి కారణాలను సమీక్షించి సరిదిద్దాలి. నిమ్స్‌లో ఆరోగ్యశ్రీ పథకంలో కీమోథెరపీ చేయించుకునే రోగులకు అవసరమైన మందులు అందుబాటులో లేవు. వారం రోజులు వేచిచూసినా మందులు రాని పరిస్థితి ఏర్పడింది. అవసరమైన మందులను బయట నుంచి తెచ్చుకోవాలని వైద్యులు తేల్చి చెప్తున్నారు. అవసరమైన మందులు పంపించాలని ఉన్నతాధికారులకు నివేదించామని, సమయానికి ప్రభుత్వం అందించకపోతే తామేం చేయాలని వైద్య సిబ్బంది చేతులెత్తేస్తున్నారు.
రేడియేషన్ మిషన్ అయితే రెండు మూడు రోజులకు ఒకసారి రిపేర్‌కి వస్తది. కొత్త మిషన్ ఏర్పాటు చేసేందుకు నిధులు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. క్యాన్సర్ బాధితుల పరిస్థితిని అర్థం చేసుకొని అవసరమైన ఔషధాలను వెంటనే అందుబాటులో ఉంచాల్సిన అవసరం ఉన్నది. అందుబాటులో ఉన్నప్పటికీ వైద్య సిబ్బంది రోగులకు ఇవ్వడం లేదా అనేది వైద్యాధికారులు తేల్చాలి.ఏ కార్పొరేట్ దవాఖానలో ఆరోగ్యశ్రీ పథకం వర్తిస్తుందో ప్రజలకు స్పష్టత ఉండటం లేదు. ఈ అంశంపై ప్రజలకు అధికారులు అవగాహన కల్పించాలి. ఉదాహరణకు యశోద, అపోలో ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచిత వైద్యం చేస్తారా? లేదా? ఒకవేళ ఆరోగ్యశ్రీ వర్తిస్తే ఎటువంటి రోగాలకు ఉచితంగా చికిత్స అందిస్తారనే విషయాలను తెలియపరచాలి. అదే విధంగా ఆరోగ్యశ్రీ పథకానికి సంబంధించి ఔషధాలను అందుబాటులో ఉంచాలి. లేదంటే డబ్బులు పెట్టి బయటి మందులు కొనలేని పేదల ప్రాణాలు పోయినట్టే. గతనెల రోజులుగా వింటున్న పదం ప్రజా పాలన. పాలకులం కాదు సేవకులం అని చెప్తున్న ప్రభుత్వ పెద్దలు సామాన్యుల సమస్యలను పరిష్కరిస్తారా? లేదా అనేది చూడాలి మరి.




# అన్నదాతల బతుకు ఆగమాయె

**తెలంగాణలో దసరా తర్వాత సంక్రాంతి అతిపెద్ద పండుగ. ఎవుసంపై ఆధారపడే రైతన్నలకు ఈ పండుగ ఎంతో ప్రత్యేకం. సమైక్య పాలనలో 60 ఏండ్ల పాటు కరువుతో సావాసం చేస్తూ ఆకలితో అలమటించిన మన అన్నదాతలు.. గడిచిన తొమ్మిన్నరేండ్లు కేసీఆర్ హయాంలో స్వర్ణయుగాన్ని చూశారు. స్వరాష్ట్రంలో ఉద్యమనేత సంకల్పంతో బీడు భూముల్లోనూ రతనాలు పండాయి.24 గంటల ఉచిత విద్యుత్తు, పుష్కలంగా సాగునీరు అందడంతో సంక్రాంతిని సంబురంగా జరుపుకొన్నారు. కానీ, ఈ సంక్రాంతికి మాత్రం రైతుల ఇండ్లల్లో సంబురం కనిపిస్తలేదు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కేసీఆర్ సర్కార్ లేకుండా జరుగుతున్న మొదటి పండుగ ఇది. కేసీఆర్ సర్కార్‌తో పాటే రైతుల జీవితాల్లో సంబురాలు మాయమయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సాగునీరు లేక, రైతుబంధు అందక కర్షకులు కష్టాలు పడుతున్నారు. 'బాపు' లెక్కన రైతులకు పెద్దదిక్కు కేసీఆర్ అండను కోల్పోయిన రైతులు దిగాలుగా ఉన్నారు.**



యాసంగి సీజన్‌కు సంబంధించి నవంబర్‌లో విడుదల కావాల్సిన 12 విడత రైతుబంధు నిధులు కాంగ్రెస్ నిర్వాకం వల్ల ఆగిపోయాయి. ఎన్నికల కోడ్ పేరిట ఆ పార్టీ ఫిర్యాదుల కారణంగానే రైతుబంధుకు ఆటంకం ఏర్పడింది. తాము అధికారంలోకి రాగానే రైతుభరోసా పేరిట అంతకుమించి పెట్టుబడి సాయం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ చివరికి చేతులెత్తేసింది. అధికారం చేపట్టి 40 రోజులైనా ఇప్పటికీ పెట్టుబడి సాయం అందించలేదు.తొమ్మిదిన్నరేండ్ల కేసీఆర్ పాలనలో సంక్రాంతి పండుగ సంబురంగా ఉండేది. సంక్రాంతి శోభకు మన తెలంగాణ పెద్ద బాపు కేసీఆర్ అందించే 'రైతుబంధు' పండుగ సంబురాలు అంగరంగ వైభవంగా జరిగేవి. పల్లెలన్నీ పండుగ వాతావరణంలో కోలాహలంగా కనిపించేవి. దేశంలో రైతులకు పెట్టుబడి సాయం అందించే పథకాన్ని తీసుకొచ్చిన మొదటి రాష్ట్రం తెలంగాణ. కాళేశ్వరం ద్వారా తెలంగాణ కోటి ఎకరాల మాగాణిగా మారింది. తద్వారా పచ్చని సిరుల పంటలు పండుతున్నాయి.అరువై ఏండ్ల ఉమ్మడి రాష్ట్ర పాలనలో రైతు బతుకు ఎట్లుండే. తొమ్మిదిన్నరేండ్ల కేసీఆర్ పాలనలో రైతులు ఎంత సంతోషంగా ఉన్నారు. గత తొమ్మిదిన్నరేండ్ల పాటు రైతుబంధు పండుగతో సంక్రాంతి సంబురం అంబరాన్ని అంటేది.తెలంగాణ బిడ్డల బాగు కోసం ఆనాడు సీఎం కేసీఆర్ ఒక తండ్రిలాగ భవిష్యత్తుకు భరోసా ఇచ్చారు. రాష్ట్రం తెచ్చిన ఉద్యమ నాయకుడే పరిపాలకుడిగా, బాపులా రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమంలో ప్రగతి పథంలో ముందుకు నడిపించారు. కేసీఆర్ బాపు నాయకత్వంలో తెలంగాణ ఎవుసం పండుగలా ఉండేది. ఆయన రైతన్నకు వెన్నెముకగా నిలిచారు.నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు పూర్తయ్యాయి. అయినప్పటికీ రైతుబంధు నగదు అందించలేదు. తూతూమంత్రంగా 30 శాతంలోపు రైతుల ఖాతాల్లో డబ్బులు వేశారు. ఇంకా 70 శాతం మంది రైతులు పెట్టుబడి సాయం కోసం ఎదురు చూస్తున్నారు. అయినప్పటికీ అప్పోసొప్పో చేసి ఇప్పటికే కొంతమంది రైతులు బోరు బావుల కింద వరినాట్లు వేశారు. సాగునీరు లేక, పెట్టుబడి సాయం అందక.. గతంలో కంటే ఈ యాసంగిలో వరి సాగు విస్తీర్ణం భారీగా తగ్గింది.బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు పంట సీజన్‌లో సమయానికి టింగ్ టింగ్ మని ఖాతాల్లో నగదు జమ అవుతుండె. 11 విడతల్లో కేసీఆర్ సర్కార్ క్రమం తప్పకుండా రైతుబంధు నిధులను విడుదల చేసి రైతన్నలను ఆదుకున్నది. గత వానకాలం సీజన్ నాటికి రూ.72 వేల కోట్లను రైతుబంధు పేరిట రైతులకు అందించింది. గతేడాది జూన్‌లో వానకాలానికి సంబంధించి పంట పెట్టుబడి సాయం కింద 65 లక్షల మంది రైతులకు రూ.7,508 కోట్లను అందించి రైతు సంక్షేమంలో తనకు తానే సాటి అని నిరూపించుకున్నది. ఈ విధంగా రైతుబంధు విషయంలో కేసీఆర్ సర్కార్ రైతులను ఎన్నడూ ఇబ్బంది పెట్టలేదు. సమయానికి నగదు అందించి ఆదుకున్నది.యాసంగి సీజన్‌కు సంబంధించి నవంబర్‌లో విడుదల కావాల్సిన 12 విడత రైతుబంధు నిధులు కాంగ్రెస్ నిర్వాకం వల్ల ఆగిపోయాయి. ఎన్నికల కోడ్ పేరిట ఆ పార్టీ ఫిర్యాదుల కారణంగానే రైతుబంధుకు ఆటంకం ఏర్పడింది. తాము అధికారంలోకి రాగానే రైతుభరోసా పేరిట అంతకుమించి పెట్టుబడి సాయం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ చివరికి చేతులెత్తేసింది. అధికారం చేపట్టి 40 రోజులైనా ఇప్పటికీ పెట్టుబడి సాయం అందించలేదు. 'అంతకుమించి' సంగతి దేవుడెరుగు.. కనీసం గతంలో కేసీఆర్ సర్కార్ అందించిన విధంగా ఎకరానికి సీజన్‌కు ఐదువేలు అయినా ఇచ్చే దిక్కులేదు. రైతుబంధు నగదును సమయానికి ఇవ్వకుండా దాదాపు 70 లక్షల మంది రైతుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతున్నది. పండుగపూట పస్తులు ఉంచుతున్నది.రైతు సంక్షేమం పట్ల కేసీఆర్‌కు ఉన్న అంకితభావం మరెవ్వరికీ ఉండదు. కేంద్ర ప్రభుత్వం అనేక విధాలుగా, ఆర్థికపరంగా ఇబ్బందులు పెట్టినా కేసీఆర్ అన్నదాతలకు ఏ ఇబ్బందీ రానివ్వలేదు. కష్టం అనే మాట రైతుల దరి చేరకుండా తొమ్మిదిన్నరేండ్ల పాటు కంటికి రెప్పలా కాచుకున్నారు. రైతుల పక్షాన నిలబడ్డారు. ఎవుసం పండుగలా, రైతు సంతోషంగా ఉండేందుకు అన్నదాతకు గత కేసీఆర్ ప్రభుత్వం అందించిన వరం రైతుబంధు. దీంతో పాటు రైతుకు ధీమాగా కేసీఆర్ ప్రభుత్వం రైతు బీమా తీసుకొచ్చింది. దీని ద్వారా 83,216 మంది రైతు కుటుంబాలకు రూ.4,161 కోట్ల పరిహారం అందించారు.కేసీఆర్ ముందుచూపు వల్లనే రాష్ట్రంలో పంటల దిగుబడి కూడా గణనీయంగా పెరిగింది. తెలంగాణ సీఎంగా ఆయన పనితీరుకు పెరిగిన సాగు విస్తీర్ణం, పంట దిగుబడి నిదర్శనం. ఇదే కేసీఆర్ దార్శనికతకు అద్దం పడుతున్నది. రూ.28,473 కోట్లతో విద్యుత్తు రంగంలో మౌలిక సదుపాయాలు కల్పించారు.సాగుకు 24 గంటల ఉచిత విద్యుత్తు అందించిన ఘనత మన కేసీఆర్‌ది. నిరంతర వెలుగుల కారణంగా మన తెలంగాణ ఆకుపచ్చ తెలంగాణగా విలసిల్లింది. గు నీటి ప్రాజెక్టులు పూర్తి చేసి నీళ్లు అందించారు. కాళేశ్వరం ద్వారా రిజర్వాయర్లు, చెరువులు, కుంటలు, చెక్‌డ్యామ్‌లు నీటితో కళకళలాడుతున్నాయి. ఈ నీళ్లను యాసంగి పంటలకు అందిస్తే కనీసం నాలుగైదు లక్షల ఎకరాలు పారుతుంది. కానీ, ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోలేదు. అటు కృష్ణా బేసిన్ కింద క్రాప్ హాలిడే ప్రకటించారు. ఈ దేశంలో మన కేసీఆర్ ఒక్కరే రైతుల కోసం, ప్రజల కోసం ఆలోచించే నాయకుడు. దేశానికి దిక్సూచి. ఆయన రైతు బిడ్డ, ఎవుసం అంటే ఆయనకు ప్రాణం. రైతు అంటే ప్రేమ. ఎవుసం కోసం, రైతు కోసం అహర్నిశలు శ్రమించే వ్యక్తి కేసీఆర్. రైతు బాగు కోసం నిత్యం తపించే తత్వం ఆయనది. రైతు కోసం ఎంతకైనా కొట్లాడుతారు. ఎవరితోనైనా ఢీ కొట్టడానికి సిద్ధమవుతారు. రైతు కంట కన్నీళ్లు చూస్తే చలించే మనసు ఆయనది. ఈ సంక్రాంతి పండుగ సమయంలో రైతులు దిగాలుగా ఉన్నారు. సంక్రాంతి అంటేనే రైతుల పండుగ. గత తొమ్మిదిన్నరేండ్ల పాటు కేసీఆర్ పాలనలో తెలంగాణలో పండుగ వాతావరణం కోలాహలంగా ఉండేది. కానీ, ఈ సంక్రాంతి పండుగ వెలవెలబోతున్నది. ఎవుసం పండుగలా, రైతు సంతోషంగా ఉన్నప్పుడే రాజ్యం పచ్చగా ఉంటుంది. ఏ ప్రభుత్వం అయినా రైతులకు అండగా నిలవాలి. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు భరోసా ఇచ్చి, సాగుకు సాయం చేయాలి.

# అదుపుతప్పి కారు బోల్తా



**చేర్యాల,జనవరి 15 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలం ఆకునూరు గ్రామ పెద్ద వాగు వద్ద చివర్లో క్రాసింగ్ రోడ్డులో కల్వర్టు వద్ద కారు అద్భుతప్పి బోల్తా పడిపోయింది. స్థానికుల వివరాల ప్రకారం నంగునూరు గ్రామ వాస్తవులని, వీరు కారులో నలుగురు చేర్యాల నుండి ఆకునూరు గ్రామం మీదుగా నంగునూరు కి బయలుదేరగా ఆకునూరు గ్రామ శివారులో కల్వర్టు వద్ద అద్భుతప్పి కారు బోల్తా పడిందని తెలిపారు. కారులో ఉన్న వారు చెలకని మల్లేశం, వారి కుమారుడు అరవిందు తో పాటు మరో ఇరువురు ఉన్నారని అన్నారు. కారు అదుపుతప్పి బోల్తా పడడంతో ఇరువురికి గాయాలయ్యాయని వారిని అంబులెన్స్ సహాయంతో చేర్యాల హాస్పిటల్కు తరలించాలని తెలిపారు.

# పెద్ద మునగాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలు బహుమతుల ప్రధానం





**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం పెద్ద మునగాల గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా పొంగులేటి శీనన్న అభిమానుల అధ్వర్యంలో సర్పంచ్ పరికపల్లి శ్రీను నేతృత్వంలో ముగ్గులు పోటీలు చర్చి సెంటర్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మహిళలు 100 మంది పైగా పాల్గొన్నారు.మొదటి బహుమతి పర్సా భవ్య గ్రైండర్ రెండవ బహుమతి బంటు రుద్ర టేబుల్ ఫ్యాన్ మూడవ బహుమతి సురోజు మల్లీశ్వరి రైస్ కుక్కర్ అందుకున్నారు.పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కన్సోలేషన్ బహుమతులు అందచేశారు. జడ్జ్ లుగా ఖమ్మం నుంచి సఖి టీమ్ సభ్యులు కనగంటి నాగమణి బృందం నిర్ణేతలుగా వ్యవహరించారు.ఈ బహుమతులు పెద్ద మునగాల సర్పంచ్ పరికపల్లి శ్రీను చేతులు మీదుగా అందచేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లడుతూ సంక్రాంతి ప్రజలందరు సంతోషం గా అష్ట ఐశ్వర్యాలతో తుల తూగుతు ఆనందంగా వుండాలని పల్లెల్లో గాలి పటాలు ముగ్గులు చాలా సంతోషంగా జరుపుకునే పండుగ అని అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సవల్ల క్రిష్ణయ్య పరికపల్లి అంజయ్య సోల శ్రీను దేగల వెంకటేశ్వర్లు పరికపల్లి బిక్షం గన్నారపు వెంకయ్య అప్పారావు కృష్ణమూర్తి జగన్ సైదులు సంతోష్ గోపీకృష్ణ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ నీటిని విడుదల చేస్తున్నట్లుగా ప్రభుత్వం వెంటనే ప్రకటించాలి.

**నీరిచ్చి రైతులను ఆదుకోండి.**

**బావులు ఎండినాయి బోర్లు ఇంకినాయి.**

**పోకల వెంకటేశ్వర్లు సిపిఐ మండల కార్యదర్శి.**

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

సాగర్ ఎడమకాల్వకు నీటి విడుదల విషయం లో ప్రభుత్వం జాప్యం చేయకుండా నీటిని విడుదల చేస్తున్నట్లుగా స్పష్టంగా ప్రకటించి రైతులకు ధైర్యాన్ని ఇవ్వాలని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈరోజు మండలంలోని గానుగబండ గ్రామం లో జరిగిన సిపిఐ గ్రామ కమిటీ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటం, గతంలో రైతుల భాదలు తెలిసి, హుజుర్నగర్ నియోజకవర్గం లోని రైతుల నీటి కష్టాలు చూసి చలించి, నియోజకవర్గం లో కృష్ణానది నుండి అనేక ఎత్తి పోతల పథకాలను కోట్ల రూపాయల ఖర్చు తో ఏర్పాటు చేసి రైతుల కష్టాలను తీర్చి, అపర భగీరదుడిగా పేరు ఘడించిన, ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటి పారుదల శాఖమాత్యులు గా, పదవి బాధ్యతలు చేపట్టటం తో, తప్పకుండ నీళ్లు వస్తాయనే నమ్మకం




తో, లక్షల ఎకరాలలో, వేల రూపాయలు ఖర్చుచేసి పంటలు వేసుకున్నారని, రైతుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వెంటనే నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, షేక్ నబిసాహెబ్, పేరయ్య, బొమ్మకంటి సోమయ్య, పంగ గోవిందా, పోకల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల్లో నిగూడంగా దాగి ఉన్న కళాత్మక శక్తిని బహిష్కృతం చేసే పండగ సంక్రాంతి : కన్న పరశు రాములు...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా జనగామ మండలం చౌదారం గ్రామంలో మహిళల్లో నిగూడముగా దాగి ఉన్న కళాత్మక శక్తిని ముగ్గుల రూపంలో బహిష్కృత పరిచే పండగ సంక్రాంతి అని లయన్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ కన్న పరశురాములు గౌడ్ అన్నారు. లయన్స్ క్లబ్ జనగామ బిబాయిజ్ ఆద్వర్యంలో చెరుకూరి వెంకటేష్ సౌజన్యంతో చౌదారం గ్రామంలో








నిర్వహించిన ముగ్గుల పోటి విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన కార్యక్రమంలో కన్నా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ముక్క రాజయ్య అధ్యక్షత వహించారు. ఒక రోజు ముందు చాటింపు చేయించి పోటీ వివరాలు ప్రకటించి ఈ రోజు ముగ్గులు వేసిన అనంతరం క్లబ్ సభ్యులతో కూడిన టీం అన్ని ముగ్గులు పరిశీలించి పది మంది నీ ఎంపిక చేసారు. 80 ఎండ్ల వృద్ధురాలు చెరుకూరి నర్సమ్మకు ప్రత్యేకంగా గుర్తించి బహుమతి ప్రదానం చేశారు. గ్రామ ప్రముఖులు దివంగత చెరుకూరి సత్తయ్య జ్ఞాపకార్థం బహుమతులను వితరణ చేసిన వెంకటేష్ సేవా నిరతిని గ్రామస్థులు, లయన్స్ సభ్యులు అభినందించారు. బహుమతులు పొందిన వారిలో వరుసగా ప్రథమ ముంజే కావేరి, చెరుకూరి శ్వేత, ముక్క ఉమ, యాశారపు రేణుక, మేడ శ్యామల, యాసారాపు భాగ్య, కాసాని స్వప్న, రాచకొండ మంజుల, కర్ల అర్చన, తౌటి మంజుల కు బహుమతులు ప్రదానం చేశారు. ఇంకా ఈ కార్యమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లగిషెట్టి కిషోర్, కార్యదర్శి కన్న శ్రీనివాస్.కోశాధికారి, ఉపాధ్యక్షుడు కందుల శ్రీకాంత్, గ్రామ ప్రముఖులు కార్ల శ్రీకాంత్,%ఱ% చెరుకూరి అనిల్, కాసాని రాములు, రాజ్, దూడల సిద్ధయ్య గౌడ్, చిలువేరి భాస్కర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# బెదిరింపులు వస్తేనే నిజమైన జర్నలిజం... బెదిరింపులకు భయపడిని వాడి నిజమైన జర్నలిస్ట్...!!

**అదిలాబాద్ బ్యూరో అక్షిత:-**



గుర్తుపెట్టుకో నువ్వు నిజాలు అవినీతి వార్తలు నువ్వు అసలు విలేకరి కాదని బెదిరింపులు నీకు రాకపోతే నువ్వు ప్యాకేజీ మటన్ బిర్యానీ అని అర్థం కోరుకుపోయి తీయని సమస్యలు అవినీతి భూకబ్జా టూ కుంభకోణాలను ఆరేసిన వాడే నిజమైన జర్నలిస్ట్ ఏ పార్టీకి తొత్తుగా కాకుండా ప్రజల పార్టీగా పనిచేసే మీడియాని నిజమైన మీడియా జర్నలిజం మీద పాత్రికేయ విద్య అంటే సమాజంలో జరుగుతున్న వాస్తవ సంఘటనలను ప్రజా మధ్యమాల.ద్వారా ప్రసారం చేయడానికి వాటిని పాత్రికేయులు లేదా ఇతరులు రాత దృశ్య శ్రావణ రీతులలో తయారుచేసి కార్యకలాపం సమాజం గురించి సమాజానికి తెలియజేయడం అంతర్గతంగానే ఉండిపోయి విషయాలను బహిర్గతం చేయడం పాత్రికేయ విద్య ఉద్దేశాలు కానీ ఇప్పుడు మనం అనుకున్నట్టు లేదు మీడియా ఒకప్పుడు జర్నలిస్ట్ అంటే భగవంతుని కంటే ఎక్కువ ప్రేమ భక్తి నమ్మకం ఉండే ఇప్పుడు అస్సలు నమ్మకం అనే పదమే లేకుండా పోతుంది రోజురోజుకు నిజాలు రాసేవారు జైల్లో బంది అవుతున్నారు ఉన్నది లేనిది అబద్ధాలు రాసేవారు నెగ్గుతున్నారు అంతెందుకు ఇప్పుడు అందరూ ప్రెస్ జర్నలిస్ట్ జర్నలిస్టులే లెక్కలేనన్ని చానల్స్ లెక్కలేనన్ని పేపర్స్ ఒకప్పుడు ఎప్పుడు ఏం జరుగుతుందో జరిగిన మన కళ్ళ ఎదుట ప్రత్యక్షం అవుతుంది కానీ ఒకటి మాత్రం నిజం నాడు నేడు ఒకప్పుడు ఇప్పుడు ఇప్పటికైనా కాబోయే కాలంలో ఆయన నిజమైన మీడియా నిజమైన జర్నలిస్ట్ ఎప్పుడూ కూడా తన ప్రాణం పోయినా ఒకేలా ఉంటాడు ఒకేలా కలిగిస్తాడు అనేది మాత్రం నగ్నసత్యం నిజమైన మీడియా నిజమైన జర్నలిస్ట్ తగలనంతవరకు సాగి కథలు ఆటలు సాగుతూనే ఉంటాయి ఈ దునియాలో...

# విద్యుత్ శాఖలో కరెంటు ఉద్యోగం అంటూ బావబామ్మర్దుల ఘరానా మోసం





**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

విద్యుత్ శాఖలో కరెంటు ఉద్యోగం అంటూబావబామ్మర్దుల ఘరానా మోసం ఇటీవల చౌటుప్పల్ లో చోటు చేసుకుంది. వివరాలకు వెళ్తే? యాదాద్రి భువనగిరి జిల్లా భోగారం గ్రామానికి చెందిన చిరంజీవి %ం/శీ% గోపాల చారి చిరంజీవి బావ చౌటుప్పల్ చెందిన సతీష్ చారి విద్యుత్ శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తాని చెప్పి ఎంతోమంది నిరుద్యోగుల నుండి డబ్బులు వసూలు చేసిన సంఘటన ఇటీవల చోటు చేసుకుంది.రంగారెడ్డి జిల్లా కుందూరు మండలానికి చెందిన గణేష్, హైదరాబాద్ జిల్లా కార్వాన్ కు చెందిన శేఖర్ ల నుండి దాదాపు 4 లక్షల 10 వేల రూపాయలు తీసుకున్నారని బాధితులు మీడియా ముఖంగా తెలియజేశారు. చిరంజీవి పైన రాజేంద్ర నగర్ పోలీస్ స్టేషన్లో గత నెలలో శేఖర్ ఫిర్యాదు చేశారు.చిరంజీవిపై రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. సతీష్ చారి తన బావమరిది చిరంజీవి ను బాహ్య ప్రపంచానికి తెలియకుండా దాదాపు 22 రోజులు దాచి పెట్టారు. సమగ్ర విచారణలో చెన్నోజు సతీష్ చారి , చిరంజీవి ఇద్దరు బావ బామ్మర్దులు కలిసి ఎన్నో అఘాయిత్యాలకు పాల్పడినట్టు తెలిసింది. చిన్నోజు సతీష్ చారి వృత్తిరిత్యా బైక్ మెకానిక్ . దొంగతనమైన బైకుల స్పేర్ పార్ట్స్ ను విడదీసి అమ్ముతున్నట్టు సమాచారం. ఇట్టి విషయంపై ఓ పత్రిక జర్నలిస్టు నిన్న సాయంత్రం చెన్నోజు సతీష్ చారి ని సంప్రదించగా నాకు ఏమీ తెలియదంటూ ఆ జర్నలిస్టును అసభ్య పదజాలంతో దూషిస్తూ ఇంకోసారి నాకు ఫోన్ చేస్తే నిన్ను చంపుతానని ఆ జర్నలిస్టును బెదిరించాడు అని తన ఆవేదన వ్యక్తపరిచారు..త్వరలో బావబామ్మర్దులు శనకొండ చిరంజీవి మరియు చెన్నోజు సతీష్ చారి ల ఆగడాలపై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ మరియు రాచకొండ పోలీస్ కమిషనర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయనున్నట్లు జర్నలిస్టు శ్రీనివాసు ఈ సందర్భంగా తెలిపారు.చిరంజీవి మరియు చెన్నోజు సతీష్ చారి ల ఘరానా మోసగాళ్ల వలలో నిరుద్యోగులు ఎవరు పడవద్దని పత్రికా ముఖంగా ప్రకటనలో బాధితులు తెలిపారు.

# బోగారం గ్రామంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

**- కూనూరు గోపాల్ స్మారకార్థంగా స్పాన్సర్**

**- రూ.20000/- రూపాయల స్పాన్సర్ చేసిన వ్యాపారవేత్త**

**- కూనూరు సాయి కుమార్ గౌడ్**

**- ఆర్గనైజింగ్ కమిటీ అందజేత**




**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, బోగారం గ్రామంలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఆదివారం నాడు బహుమతులు, క్రీడా సామాగ్రి కోసం ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్ రూ.20000/- రూపాయలు స్పాన్సర్ చేసి ఆర్గనైజింగ్ టీమ్ కి అందజేశారు. అనంతరం సాయి కుమార్ గౌడ్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక దారుఢ్యాన్ని కలగ చేస్తాయని, గ్రామంలోని యువకులంతా ఉత్సాహంగా పాల్గొని ఈ యొక్క క్రీడోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు బద్దుల రవి, హరిప్రసాద్, రాపోలు శ్రీకాంత్, స్వామి, ఎండి.మోహిన్, జెల్లా శ్రీను, వరుణ్, గోగు సురేష్, వనం క్రాంతి, చిరుగొను నవీన్, సాయి, గుంజ గణేష్, నవీన్ రెడ్డి, రాపోలు నాగరాజు, పబ్బు దనంజయ్, నేరేటి సురేష్, బద్దుల రాజు, కుంజ శివ, వవం అలంకారం, బొడ్డుపల్లి రాజు, బెగరి అంజి, కొక్కుల బాలాజీ, కోక్కుల శంకర్, బద్దుల నర్సింహా, బైకాని మహేష్, గోగు మహేష్, గోగు లక్ష్మణ్, తెలుసూరి చరణ్, బొడ్డుపల్లి శివ ప్రసాద్, నేరేటి మణి, కొక్కుల ప్రకాష్, గోగు శ్రీను, మెట్టు మనోహర్, గుంటగడ్ల శ్రీనివాస్ రెడ్డి, గోగు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఊరూరా సంక్రాంతి సంబరాలు

**చేర్యాల,జనవరి 15 అక్షిత ప్రతినిధి:**



సంక్రాంతి వేడుకల సందర్భంగా సిద్దిపేట జిల్లా చేర్యాల మండల ప్రజలు సోమవారం సంక్రాతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. చేర్యాల పట్టణంతోపాటు ప్రతి గ్రామంలో ఉదయం ముగ్గుల హరివిల్లులు అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి.చిన్నారులు గాలిపతాలు ఎగురావేస్తూ కేరింతల నడుమ సంబరాలు చేసుకున్నారు.ఉదయాన్నే భోగి మంటలు వెలిగించడంతో సంబరాలను ఏర్పాటు చేసిన భోగి మంటలు, పండుగ వాతావరణంను తలపించేలా రంగ వల్లులు, చెరుకు గడల అలంకరణ, అతిధులకు సన్నాయి మేళాలతో స్వాగతం, గంగిరెద్దుల, డప్పు సన్నాయి రాగాలు, చిన్నారులకు భోగి పండ్లతో వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో పిల్లలతో పెద్దలందరూ కలిసికట్టుగా వేడుకల్లో పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com





# నేరుగా ఓటీటీలోకి కీర్తి సురేశ్ థ్రిల్లర్ సినిమా



స్టార్ హీరో హీరోయిన్లు ఉన్న సినిమాను నిర్మాతలు థియేట్రికల్ రిలీజ్ చేయడానికే ఇష్టపడతారు. కరోనా టైంలో ఓటీటీ రాజ్యమేలింది. కానీ ఇప్పుడు తగ్గుముఖం పట్టింది. జనం హ్యాపీగా హాళ్లకు వెళ్లి సినిమా చూస్తూ వినోదం పొందుతున్నారు. అయితే కొందరు మేకర్స్ ఈ రూట్లో రిస్క్ చేయడం ఇష్టంలేకనో, మంచి ఆఫర్స్ కారణంగానో డిజిటల్ వైపు మొగ్గు చూపుతున్నారు. ఇప్పుడు ఇదే బాటను కీర్తి సురేశ్ పోలీస్ ఆఫీసర్‌గా నటించిన 'సైరెన్' ఎంచుకుంది. చాలా రోజుల క్రితమే షూటింగ్ పూర్తి చేసుకొని విడుదలకు సిద్ధంగా ఉంది చిత్రం. 'పొన్నియన్ సెల్వన్'తో ప్రేక్షకులకు దగ్గరైన జయం రవి ద్విపాత్రాభినయం చేశారు. అనుపమా పరమేశ్వరన్ మరో హీరోయిన్‌గా చేసింది. ఆంటోనీ భాగ్యరాజ్ దర్శకత్వం వహించారు. సముద్రఖని, యో

# అన్నీ గుర్తుంచుకునే క్లిక్ శంకర్



బాలీవుడ్ అగ్ర హీరోల్లో ఒకరైన సైఫ్‌అలీఖాన్ ప్రస్తుతం వరుస సినిమాలను అంగీకరిస్తున్నారు. తాజాగా ఆయన సైకలాజికల్ థ్రిల్లర్ కథకు ఓకే చెప్పారు. 'క్లిక్ శంకర్' పేరుతో తెరకెక్కించబోతున్న ఈ సినిమాకు తమిళ 'మారి' ఫేమ్ బాలాజీ మోహన్ దర్శకత్వం వహిస్తారు. జంగిల్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం మేలో సెట్స్‌మీదకు వెళ్లనుంది. ఈ సినిమాలో హైపర్ థైమీసియా అనే అరుదైన మానసిక రుగ్మతతో బాధపడే పోలీస్ ఇన్‌స్పెక్టర్ పాత్రలో సైఫ్‌అలీఖాన్ కనిపించనున్నారు. తన జీవితంలో జరిగిన ప్రతీ సంఘటనను గుర్తుంచుకోవడం, గతం పదేపదే గుర్తుకు రావడం హైపర్ థైమీసియా రుగ్మత తాలూకు లక్షణాలు. సైఫ్‌అలీఖాన్ పాత్ర చుట్టూ పండే హాస్యం, కథలోని సస్పెన్స్, థ్రిల్లర్ అంశాలు కొత్త అనుభూతిని పంచుతాయని చిత్ర బృందం పేర్కొంది. ప్రస్తుతం సైఫ్‌అలీఖాన్ తెలుగులో 'దేవర-1' చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. దీనితో పాటు హిందీలో ఇన్వెస్టిగేటివ్ డ్రామా 'కర్తవ్య' సినిమాలో నటిస్తున్నారాయన.

# వాటిని చూస్తే భయం



అగ్ర కథానాయిక సమంత ప్రస్తుతం నటనకు కాస్త విరామమిచ్చి ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకుంటున్నది. సోషల్‌మీడియాలో మాత్రం తరచుగా అభిమానులతో టచ్‌లో ఉంటున్నది. తాజాగా ఈ భామ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పెట్టిన పోస్ట్ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నది. ఫ్లవర్ బొకేను (పుష్పగుచ్ఛం) ముందుపెట్టుకొని చూస్తున్న ఓ ఫొటోను షేర్ చేసిన సమంత..దానిపై ఓ ఇంట్రెస్టింగ్ కామెంట్ రాసింది. 'నాకు పువ్వులంటే చాలా ఇష్టం. కానీ అలర్జీ కారణంగా వాటికి దూరంగా ఉండాల్సి వస్తున్నది. అందుకే ఫ్లవర్ బొకేలను చూస్తే చాలు మనసులో రకరకాల భావాలు మెదలుతాయి. నా శరీరానికి ఈ ఫ్లవర్స్ పడవు. ఈ బొకేల వల్ల గతంలో ఓసారి ఎమర్జెన్సీ రూమ్‌కు వెళ్లాల్సి వచ్చింది. అందుకే ఇవంటే భయం' అని పేర్కొంది. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. గత ఏడాది 'ఖుషి' తర్వాత తెలుగులో మరే చిత్రాన్నీ అంగీకరించలేదు సమంత. హిందీలో మాత్రం 'సిటాడెల్' వెబ్‌సిరీస్‌లో నటిస్తున్నది.

# 'యానిమల్' నుంచి 'అమ్మాయీ' సాంగ్ ఫుల్ వీడియో రిలీజ్

అర్జున్ రెడ్డి  ఫేమ్ సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో వచ్చి బ్లాక్ బస్టర్ అందుకున్న తాజా చిత్రం 'యానిమల్'  రణబీర్ కపూర్ రష్మిక మంధాన హీరో హీరోయిన్‌లుగా వచ్చిన ఈ చిత్రం డిసెంబర్ 01న ప్రేక్షకులు ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ అందుకుంది. ఇప్పటివరకు ఈ సినిమా రూ.900 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ మూవీలోని పాటలు ఎంత బిగ్ హిట్ అయ్యాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇప్పటికే ఈ సినిమా నుంచి పాటలను ఒక్కొక్కటిగా విడుదల చేస్తున్న మేకర్స్ తాజాగా మరో పాటను విడుదల చేశారు.



కొప్పున పూలెట్టుకొని
మెస్మరైజ్ చేస్తున్న
ఇషా గుప్తా..

# ఘనంగా జర్నలిస్టు రమేష్ జన్మదిన వేడుకలు

నాడు పేపర్ బోయ్ గా నేడు సూర్య దినపత్రిక కోదాడ ఇన్చార్జిగా

స్వశక్తి తో ఎదిగిన జర్నలిస్ట్ రమేష్ అభినందనీయుడు

మంచికి మారుపేరుగా స్నేహానికి చిరునామా గా రమేష్

అస్తమించని సూర్యుడు సూర్య దినపత్రిక జర్నలిస్టు రమేష్..

జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రమేష్ కృషి అభినందనీయం

రమేష్ కు ఘనంగా జన్మదినం









## శుభాకాంక్షలు తెలిపిన తోటి జర్నలిస్టు మిత్రులు

కోదాడ అక్షిత ప్రతినిధి

కోదాడ డివిజన్ బడుగుల గొడుగు సూర్య దినపత్రిక ఇన్చార్జి లావుడీ యా రమేష్ జన్మదిన వేడుకలు సోమవారం కోదాడ పట్టణంలో తోటి జర్నలిస్టు మిత్రులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం పలువురు మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టిన రమేష్ ఉన్నత విద్యలు అభ్యసించి స్వశక్తితో జర్నలిస్టుగా ఎదిగి పేరు ప్రఖ్యాతలు సంపాదించారని కొనియాడారు నాడు పేపర్ బాయ్ గా జీవితాన్ని ప్రారంభించి నేడు సూర్య దినపత్రిక కోదాడ డివిజన్ కు ఇన్చార్జిగా ఎదగడం ఎంతో గర్వకారణం అన్నారు మంచికి మారుపేరుగా స్నేహానికి చిరునామాగా రమేష్ అందరి మన్నలను పొందాలన్నారు భవిష్యత్తులో రమేష్ ఉన్నత స్థానాలకు ఎదగాలని ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు జూలూరి భద్రం మల్లయ్య వెంకన్న హమీద్ బసవయ్య బండి శ్రీను సైదులు ఎస్ఎస్ శ్రీనివాసరావు, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు

## సంగారెడ్డిలో పండుగ పూట విషాదం.. గాలిపటం ఎగరేస్తూ..

సంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :

జిల్లాలో పండుగ పూట విషాదం చోటు చేసుకుంది. ఝరాసంగం మండలం పొట్ పల్లిలో గాలిపటం ఎగరవేస్తూ కరెంట్ షాక్‌తో యువకుడు శివకుమార్(22) మృతి చెందాడు. సంక్రాంతి పండుగ సందర్భంగా శివకుమార్ తన ఇంటి వద్ద గాలిపటం ఎగురవేశాడు. అయితే గాలిపటం ఎగురుకుంటూ వెళ్లి విద్యుత్ తీగలకు ఇరుక్కుంది. దీంతో శివకుమార్ గాలిపటాన్ని తీసేందుకు ప్రయత్నిస్తుండగా ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాడు. విద్యుత్ షాక్‌తో శివ చేతులు, తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు జహీరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించేలోగా మార్గమధ్యలోనే శివకుమార్ ప్రాణాలు కోల్పోయాడు.

## గవర్నర్ తమిళిసై నివాసంలో ఘనంగా సంక్రాంతి సంబురాలు



చెన్నై, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ సంక్రాంతి సం బురాల్లో పాల్గొన్నారు. తమిళనాడు రాజధిని చెన్నైలోని తన నివాసంలో సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుల్లో పాల్గొన్న తమిళిసై.. తన భర్తతో కలిసి కట్టెల పొయ్యిపై పాయసం వండారు. ప్రత్యేకంగా అలంకరించిన కుండలో బియ్యం, బెల్లం వేసి పాయసాన్ని కలియబెట్టారు. అనంతరం అక్కడున్నవారికి దానిని వడ్డించారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యం



నకిరేకల్ అక్షిత ప్రతినిధి

గుర్తు తెలియని ఓ వ్యక్తి మృత దేహం రామన్నపేట ఏరియా ఆసుపత్రిలో సోమవారం లభ్యమైంది. ఈ సంఘటన రామన్నపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఆసుపత్రి ఆవరణలో సిమెంట్ బెంచి పై పడుకొని అలాగే మృతి చెంది ఉన్నారు. అతని కుడి కాలుకి ఆసుపత్రి కట్టు కట్టి ఉంది. ఈ వ్యక్తి ఆచూకీ తెలిసిన వారు రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## పీఓకేలో పర్యటించిన బ్రిటిష్ రాయబారి

### తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసిన భారత్


న్యూఢిల్లీ,

పాకిస్తాన్‌లో బ్రిటన్ రాయబారిగా ఉన్న జేన్ మారియట్ ఇటీవల పాక్ ఆక్రమిత్ కాశ్మీర్(పీఓకే)లో పర్యటించడం వివాదాస్పదమైంది. పాకిస్థాన్‌లోని %ఖఖ% హైకమిషనర్ జేన్ మారియట్ జనవరి 10న మీర్పూర్‌ను సందర్శించారు. దీనిపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆమె పర్యటన "అత్యంత అభ్యంతరకరం.. భారత సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతకు భంగ కలిగించే చర్య" అంటూ భారత విదేశాంగ శాఖ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఈ ఉల్లంఘనపై విదేశాంగా కార్యదర్శి వినయ్ మోహన్ క్వాత్రా భారతదేశంలోని బ్రిటిష్ హైకమిషన్‌కి తీవ్ర నిరసన తెలిపినట్లు మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది. జమ్మూ కాశ్మీర్, లడఖ్ కేంద్రపాలిత ప్రాంతాలు భారతదేశంలో అంతర్భాగం ఉన్నాయి, ఎప్పుడూ ఉంటాయని ప్రకటనలో పేర్కొంది. ఇటీవల పీఓకేని సందర్శించిన పాక్ లోని బ్రిటిష్ రాయబారి జేన్ మారియట్ ఎక్స్(ట్విట్టర్)లో ఆ ఫోటోలను షేర్ చేశారు. బ్రిటీష్ పాకిస్తానీ మూలాల్లో 70 శాతం మీర్పూర్ నుంచి వచ్చినట్లు తెలిపారు. " మీర్పూర్ నుంచి సలామ్, యూకే-పాకిస్తాన్ ప్రజల మధ్య ఉన్న బంధం.. 70 శాతం బ్రిటిష్ పాకిస్తానీ మూలాలు మీర్పూర్ నుంచి వచ్చాయి. ప్రవాసుల ప్రయోజనాల కోసం కలిసి పనిచేయడం చాలా కీలకం" అని ఆమె వ్యాఖ్యానించారు. ఆమె వ్యాఖ్యలు సిగ్గు చేటని భారత నెటిజన్లు మండిపడుతున్నారు. ఆమెపై చర్యలు తీసుకోవాలని యూకే ప్రధాని రిషి సునాక్‌ని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనకు ముందు అక్టోబర్ 2023లో పాకిస్తాన్ లోని అమెరికా రాయబారి డేవిడ్ బ్లోమ్ కూడా ఇలాగే పీఓకేలోని గిల్గిట్-బాల్టిస్థాన్ సందర్శించడం వివాదాస్పదమైంది. పీఓకే భారత్‌లో అంతర్భాగమని మన దేశం చెప్పింది.

# ఏపీలో అసైన్డ్ భూములపై త్రిసభ్య కమిటీ

ఈ నెల20లోగా కమిటీకినివేదికల ను నివేదించాలి

జిల్లాల వారీగా సబ్ రిజిస్ట్రార్లకు పంపిన భూముల జాబితా



బ్యూరో ఛీఫ్

ఏపీలో అసైన్డ్ భూముల క్రమబద్ధీకరణ (భూ యాజమాన్యపు హక్కులు) కల్పించే ప్రక్రియలో భూవిస్తీర్ణంలో హెచ్చు తగ్గులు నివారించేందుకు ప్రభుత్వం తాజాగా జిల్లాల వారీగా త్రిసభ్య కమిటీని నియమించింది. ఆయా జిల్లాల్లో సంబంధిత జిల్లా రెవిన్యూ అధికారి (డిఆర్ఓ), జిల్లా రిజిస్ట్రార్ (డిఆర్) జిల్లా జాయింట్ రిజిస్ట్రార్ (ఆర్ఓ) ఈ కమిటీలో సభ్యులుగా వుంటారు. జిల్లా కలెక్టర్లకు వచ్చే ఫిర్యాదులను కార్యాలయంలో రిజిస్టర్లో నమోదు చేయాలి. ఆన్లైన్లో నమోదైనా, కాకపోయినా రిజిస్టర్ డాక్యుమెంట్స్ ఆధారంగా నమోదు చేసి కమిటీకి నివేదించాలనిప్రభుత్వంఆదేశించింది ఇందుకు సంబంధించి ఈనెల 13న సిఎస్ డాక్టర్ కెఎస్ జవహర్ రెడ్డి త్రిసభ్యకమిటీని నియమిస్తూ విధి విధానాలు జారీ చేశారు. భూములకు యాజమాన్యపు హక్కుల కల్పించే ప్రక్రియను ఈనెల 18లోగా పూర్తి చేయాలని, 20కల్లా కలెక్టర్లకు వచ్చిన అభ్యంతరాలను పూర్తి చేసి కమిటీకి నివేదించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. అసైన్డ్ భూముల పట్టాలు పొంది 20 సంవత్సరాలు దాటిన భూ యజమానులకు సంబంధించి సర్వే నెంబర్లను (నిషేధిత భూముల జాబితా నుంచి) తొలగింపు ప్రక్రియ జరుగుతోంది. రికార్డుల్లో ఉన్న విస్తీర్ణానికి క్షేత్రస్థాయిలో భూముల విస్తీర్ణంలో తేడాలు వస్తున్నట్లు రైతుల నుంచి ప్రభుత్వానికి ఫిర్యాదులు అందుతున్నాయి. దీంతో రెవిన్యూశాఖ అప్రమత్తమైంది. నిషేధిత జాబితా నుంచి తొలగింపు ప్రక్రియను సర్వే నెంబర్ల ఆధారంగా క్షుణ్ణంగా పరిశీలించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కసరత్తు వేగవంతం చేయాలని ప్రభుత్వం జిల్లా కలెక్టర్లను ఆదేశించింది. ఈనేపథ్యంలో ఆయా భూములకు సంబంధించి భూయాజమాన్యపు హక్కులు కల్పించేందుకు చివరిగా జిల్లా రిజిస్ట్రార్లకు పంపే జాబితాను మరొకసారి వెరిఫికేషన్ చేయాలని ప్రభుత్వం తాజాగా జిల్లా కలెక్టర్లను ఆదేశించింది. కమిటీలో వెబ్ల్యాండ్ స్థితిగతులను ఆన్లైన్లో ప్రస్తావించకుండా జిల్లా కలెక్టర్లు నుంచి తొలగించడానికి వచ్చిన ప్రతిపాదనల ఆధారంగా రిజిస్టర్ చేసే అధికారులందరూ పత్రాలను నమోదు చేయాలని తొలగించాలని ప్రభుత్వం పేర్కొంది. వీటితోపాటు రాష్ట్రవ్యాప్తంగా నీటి సంఘాల పరిధిలోని 11,266 ఎకరాల భూములకు సంబంధించి అసైన్డ్ పట్టాల విషయంలో పట్టాదారు కాలమ్ వద్ద ప్రభుత్వ భూమి, లేక గయాలు, మిగులుభూమి, పట్టాదారు పేరు లేకుండా ఖాళీగా ఉంచడం లాంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి వాస్తవంగా సాగు దారులు ఎవరున్నారో వారిని గుర్తించి ఆయా భూ యజమానుల పేర్లతో భూ యాజమాన్యపు హక్కులు కల్పించాలని ప్రభుత్వం జిల్లా కలెక్టర్లను ఆదేశించింది.

### జిల్లాల వారీగా సబ్ రిజిస్ట్రార్లకు పంపిన భూముల జాబితా

రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి రాష్ట్రం నుంచి నేటి వరకు ప్రభుత్వాలు అర్హులైన పేదలకు 27.14లక్షల ఎకరాల భూములకు పట్టాలిచ్చింది. గతేడాది నవంబరు నెలలో నూజివీడు సభలో సిఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి 1521లక్షల ఎకరాల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగింపులు చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఇది ఇలా ఉంటే రెవిన్యూ శాఖ రాష్ట్రవ్యాప్తంగా సరైన రికార్డులు, భూమితనదేననిచూపేడాక్యుమెంట్లుచూపలేదనే కారణంతో 11.61 ఎకరాల భూములున్నట్లు గుర్తించింది. తాజాగా ఈనెల 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లో 7.60 వేల ఎకరాలను నిషేధిత జాబితా నుంచి తొలగించేందుకు అన్ని అర్హతలున్నట్లు రెవిన్యూశాఖ గుర్తించింది. అందులో 4.42 లక్షల ఎకరాల జాబితాలను జిల్లా రిజిస్ట్రార్లకు ఆయా జిల్లాల కలెక్టర్లు జాబితాలను పంపారు. మరో 3.21లక్షల ఎకరాల విస్తీర్ణానికి సంబంధించి జాబితాను నిర్ధారించాల్సి ఉంది.

# స్వామియే శరణం అయ్యప్పా!

స్వామీశరణం!అయ్యప్పశరణం! అయ్యప్ప స్వామి నామస్మరణతో

## మార్మోగిన శబరిమల సన్నిధానం పొన్నంబలమేడు పర్వత శిఖరాల్లో మూడుసార్లు మకరజ్యోతి దర్శనం మకరజ్యోతి దర్శనంతో పులకించిన అయ్యప్ప భక్తులు

బ్యూరో ఛీఫ్

శబరిమలలో మకర జ్యోతి దర్శనం ఇచ్చింది. పొన్నంబలమేడు పర్వత శిఖరాల్లో నుంచి భక్తులకు మూడు సార్లు మకరజ్యోతి కనిపించింది. మకరజ్యోతి దర్శనం కాగానే స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణతో శబరిమల సన్నిధానం మార్మోగింది. జ్యోతి దర్శనంతో భక్తులు ఆనంద పరవశానికి లోనయ్యారు. జ్యోతి దర్శనం కోసం దేశం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు శబరిమల తరలివచ్చారు. అయ్యప్ప భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. మకర సంక్రాంతి పర్వదినాన జ్యోతి రూపంలో అయ్యప్ప స్వామి దర్శనం ఇస్తారనిభక్తులుబలంగా నమ్ముతారు కాంతమాల కొండలపై దేవతలు, రుషులు కలిసి భగవంతునికి హారతి ఇస్తారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ముందుగా తిరువాభరణాలతో పందళరాజవంశీయులు సన్నిధానం చేరుకున్నారు. జ్యోతి దర్శనానికి ముందు పందాళం నుంచి తీసుకువచ్చిన తిరువాభరణాలను ప్రధాన అర్చకులు స్వామివారికి అలంకరించారు. అనంతరం మూలమూర్తికి హారతి నిచ్చారు. ఆ వెంటనే క్షణాల్లో చీకట్లను తొలగిస్తూ పొన్నాంబలంమేడు పర్వత శ్రేణుల నుంచి జ్యోతి దర్శనమైంది. మండలకాలం పాటు దీక్ష చేసి ఇరుముడి కట్టుకుని శబరిమలకు చేరుకున్నారు భక్తులు. పంబలో స్నానం చేసి సన్నిధానం చేరుకుని మణికంఠుని దర్శనం చేసుకుని మకర జ్యోతి దివ్యానుభూతితో పరవశించిపోయారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073